REGD. NO. A. 40 | ప్రతి 0-3-0 | శుక్రవారం 23-10-59

# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 43

# ఆంధ్రలో సోషలిస్టుపార్టీయే లేకుండాపోతుందా?

## ప్రజాసోషలిస్టునుండి ప్రజాస్వామ్య సోషలిస్టువరకు శ్రీ రాజు

ఆంధ్రలో సోషలిస్టుపార్టీ అంటూ లేకుండా పోయినా ఆశ్చర్యం వుండేట్లు లేదు. రాష్ట్రంలో సోషలిస్టుపార్టీ అంటే రాజాగా, రాజంటే సోషలిస్టుపార్టీగా వుండేది — శ్రీ గజపతిరాజాగారి పాతదినాళ్లలో. అంటే విజయనగరం సంస్థానాధిపతుల పేరు, పైపైయే యీ పార్టీగా వుండేదంటే, కొంత కఠినంగావున్నా, యదార్థానికి భిన్నంగా మాత్రం వుండదు. రాజాగారు ప్రజాసోషలిస్టు పార్టీని వదలి, లోహియా పార్టీలో చేరిన తర్వాత ఆపార్టీ పరిస్థితినిచూస్తే అది సత్యమని అంగీకరించక తప్పదు. రాజా అనంతర పి.యస్.పి. లో ప్రజలులేకుండా పోయారు; పార్టీ లేకుండా పోయింది! ఆంధ్రలో ప్రజా సోషలిస్టుపార్టీ అంటే మాకు ప్రత్యక్షంగా కనబడేది ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారొక్కరే!

*

విజయనగరం రాజాగారు లోహియా సోషలిస్టు పార్టీలో కూడా చాల కాలం వుండలేకపోయారు. చేరిన కొద్దిరోజులకే లోహియాతో తగాదాపడి, రాజాగారు ఆ పార్టీ నుండి వేరైనారు. తన పక్ష్యులను డెమొక్రటిక్ పార్టీలో చేర్చి డెమొక్రటిక్ సోషలిస్టుపార్టీకి నాయకులైనారు. అప్పుడు ఆంధ్రలో లోహియా సోషలిస్టుపార్టీ అవశేషాలే లేకుండా పోయింది. అక్కడకూడా రాజాగారి సోషలిజంతో డెమొక్రాట్లకు, డెమొక్రాట్ల ప్రజాస్వామ్యంతో రాజాగారికి గిట్టలేదు. నష్టంలేకుండా ఎవరి భాగాలు వారు పంచుకొని ఆ ఫలు దక్కించుకున్నారు. ఈనాడు రాజాగారు కేవలం సోషలిస్టుగాదు, ప్రజాస్వామ్య సోషలిస్టు. అంటే, అంతకుముందు నిరంకుశ సోషలిస్టనిగాదు భావం.

వారు వ్యక్తిగా నిరంకుశులు గాకపోవచ్చుగాని, వారి రాజకీయాలుమాత్రం తత్తుల్యంగానే వుంటాయి. వారు పార్టీని మారిస్తే వారితోపాటు అందరూ సమూలంగా మారవలసిందే. వారుండే ఏ పార్టీలోనైనా వారి

**భావ తరంగాలు**
మా రాజకీయ పరిశీలకుడు

మాటే దాని బాట. ఎవరిని ఎప్పుడు రాజీనామా యివ్వమన్నా యివ్వాలి; తాను ఎవరిని పెట్టినా బలపరచాలి; తనతో పాటు వారూ మారాలి. తన ప్రాంతంలో తనమాట వేదవాక్కు కాబట్టి, రాజాగారు యీవిధంగా ఆడుతుంటారు. ఇది ఒక విధంగా నిరంకుశత్వమే! ప్రజలపేరుతో, ప్రజలసమ్మతిమీద జరిగేది కాబట్టి, దీనిని ప్రజాస్వామ్య నిరంకుశత్వమన్నా ఆక్షేపణలేదు! అందువల్లనే కాబోలు రాజాగారు తన సోషలిజానికి ప్రజాస్వామ్యాన్ని చేర్చుకున్నారు. డెమొక్రటిక్ సోషలిస్టు కదండీ!

*

గజపతి రాజాగారిలో యిటీవల పెద్ద మార్పు, మార్పంటే మామూలు మార్పుగాదు, విప్లవకరమైన మార్పు. సోషలిస్టుపార్టీల సోషలిజంమీద క్రమంగా వారికి విశ్వాసం తగ్గుతూ వస్తున్నది. వారి నాయకులమీదకూడా అంతే! కాంగ్రెస్ సోషలిజమే మెరుగనే అభిప్రాయం వారిలో బలపడుతున్నది. అందువల్లనే సోషలిస్టు నాయకులలోకూడా 'కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ' స్థాపకులు శ్రీ జయప్రకాశ్ నారాయణమీద పూర్తిగా అభిమానం

—కొరవ 12-వ పేజీలో

# జిల్లా ఉత్తర తాలూకాలలో

## భూకంపం–12 తేదీ అర్ధరాత్రి సమయంలో

నెల్లూరుజిల్లా ఉత్తరతాలూకాలలో—దర్శి మొదలు కోవూరువరకు— 12 తేది రాత్రి పెద్దశబ్దంతో భూకంపం సంభవించినట్లు మాకు చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. అయితే ఎక్కడా ఏవిధమైన నష్టమూ లేదు.

ఇటు ఒంగోలు, అటు మార్కాపురం మధ్యవున్న దర్శితాలూకా గ్రామాలలో ఆనాటిరాత్రి కొద్ది సెకండ్లసేపు భూమి కంపించినట్లు శాసనసభ్యుడు శ్రీ రమణారెడ్డి, శ్రీ మహానంద తెల్పుతున్నారు.

పొదిలిలో, చుట్టుప్రక్క గ్రామాలలో 12 తేది రాత్రి సరిగా 12–55 గంటలకు భూకంపం సంభవించిందని, ఒక పెద్దశబ్దంవచ్చి యిండ్లన్నీ కదలిపోయినవని, నిద్రపోయేవారు కూడా యీ కంపానికి మేలుకున్నారని, నష్టం కలిగినట్లు తెలియలేదని హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ జి. మునుస్వామిగారు వ్రాస్తున్నారు.

కనిగిరితాలూకాలోని గ్రామాలన్నింటిలో, అంటే వెలిగొండలవరకు కంపించిందని, కదక మంచాలు జరిగిపోయినవని, కొన్నిచోట్ల పెట్టెలు చక్కాలు క్రిందపడి పగిలినవని, కనిగిరిలో ఖురాన్ చదువుచోట మేలుకొని వింటున్న [illegible] స్త్రీలు కండ్లుతిరిగి క్రిందపడి [illegible] రని శాసనసభ్యుడు శ్రీ మాలా [illegible] తెల్పుతున్నారు.

[illegible] కొండపి ప్రాంతంలో [illegible] సమయంలో భూమి కొన్ని సెకండ్లసేపు కదిలిందని, పెద్ద శబ్దంకూడా వినిపించి, నిద్రపోతున్న [illegible] కూడా దిగ్భ్రాంతులైనారని, నష్టమేమీలేదని [illegible] వుప్పలపాడునుండి శ్రీ జి. పట్టాభిరామస్వామి చౌదరిగారు తెల్పుతున్నారు.

కావలి పట్టణంలో ఒంటిగంటప్పుడు పెద్దశబ్దంతో భూమికంపించిందని, ప్రజలు భయపడ్డారని ఒక విలేఖరి తెల్పుతున్నారు.

రాళ్లపాడు ప్రాజెక్టు సమీపంలోని కొయిటలో 12 తేది రాత్రి 11–30 గంటలకు పెద్దశబ్దంతో భూమికంపించడం ప్రారంభమై, కొన్నినిముషాలు వుండినదని, తామువున్న [illegible] వుండిన గోడకూడా పగిలిందని, ఎన్నిక

—కొరవ 12-వ పేజీలో


రవికె బిగుతు రాణించవలెనంటే

లియోగోల్డ్‌బర్గ్
గోల్డ్‌నెట్
స్టైల్‌సిల్
నైలాన్



రాయవరపు శంకరయ్య అండ్ సన్సు
CLOTH MERCHANTS
ట్రంకురోడ్డు | TELEPHONE : 138 | నెల్లూరు

RATES ARE FIXED PLEASE

# శ్రీమద్భాగవత కథలు

కొలకుల నారాయణరావు .. సావిత్రి ..

## (11)
## రంతిదేవుడు

'సంకృతి' యను మహారాజునకు 'గురుఁడు' 'రంతిదేవుఁడు' అను ఇద్దరు పుత్త్రులు కల్గిరి. అందులో రంతిదేవుఁడు భక్తాగ్రణి. భగవంతుని సర్వకాల సర్వావస్థలయందు ధ్యానించుచుఁ బ్రజల నత్యంతాభిమానముతోఁ బరిపాలించెను. బొక్కసములోని ద్రవ్యమంతయు వినియోగించి బావులను దేవాలయములను విద్యాశాలలను గట్టించెను. తనయొద్దనున్న సర్వస్వము బీదలవంటి ప్రజలకు ధారవోసి శేషించిన రాజ్యమును గొడుకులకు నొప్పగించి ధర్మపత్నితోఁ గూడి కాననములకేఁగెను. ఆ ధర్మమూర్తియగు నృపాలుఁడు పురమును విడిచిపెట్టినది మొదలు నలుబదియెనిమిది దినములవరకు శాకనికి నన్నము దొరకదయ్యెను; చెట్ల ఫలములు కాన్పింపకపోయెను; నీరు దక్కదయ్యెను. ఆఁకలిచే రాజదంపతులు మలమల మాడిపోయిరి. చిట్టచివరకు వారు సమీపమున నున్న పట్టణమునకుఁబోయి చేరఁగా, రాజదేహం క్షుద్బాధచే మూర్ఛఁబోయెను. చింతచేఁ గ్రుంగిపోయిన రాజు ధర్మపత్నిని నొక్క చెట్టు నీడక్రిందఁ బరుండఁబెట్టి ఆ పట్టణములోనికి భిక్షార్థియై పోయెను.

అప్పుడా పట్టణమందు నొక్క గృహమేధి బ్రాహ్మణులకు సత్రసాపేక భోజనము నొసఁగుచుండెను. రాజామాట నాలకించి చచ్చిపోవుటకు సిద్ధముగానున్న భార్యను కాపాడు నిమిత్తము పిడికెఁడు నన్నము సంగ్రహించుటకు నచ్చోటికిఁబోయెను. భిక్షమును నర్థించుటకు సిగ్గుచాలని యా మహారాజు గృహమేధియింటికి ముందరనున్న వేదికపై నాసీనుఁడై భగవంతుని ప్రస్తుతించుచుండెను. ఇది కనిపెట్టిన గృహస్థుఁడు వెలుపలికి వచ్చి రంతిదేవుని నాదరించి నెయ్యి పాయసము నీరును గలిగిన యన్నమును నాతని కిచ్చెను. రంతిదేవుఁడు మిక్కిలి సంతోషించి ఆ యన్నమును గ్రహించి జలపాత్రను కేఁబూని భార్యచెంతకు నేఁగి యన్నము నామెను నిచ్చుఁటూపెను. ఆ యవసరమున నొక్క భూసురుఁడు వచ్చి యతిథియై యాహారము నడిగెను. రంతిదేవుఁడాతని నాదరించి ప్రియముతో వారి సమర్పణమంచు నన్నములో సగమిచ్చెను; ఆ బ్రాహ్మణుఁడు సగమును భుజించి వెళ్లిపోయెను. ఇంతలో నొక శూద్రుఁడు అతిథియై రాఁగా మిగిలిన యన్నములో సగము నొసంగెను. సంతుష్టిగా నా అన్నమును దిని శూద్రుఁడు వెళ్ళిన వెంటనే కుక్కలు కొన్ని వచ్చెను. వానికి రంతిదేవుఁడు అన్నశేషమంతయు నిచ్చివేసెను.

ఆ క్షణమే యొక చండాలుఁడు రాజునొద్దకుఁ బరుగులిడుకొనుచు వచ్చి "మానవనాథా! దప్పిచే ప్రాణము పోవుచున్నాఁడను; నీకుఁ జిక్కిన పానీయము నాకుఁబోసి బ్రతికింపుము. నీకుఁ బుణ్యమగును..." అని దీనాతిదీనముగాఁ బ్రార్థించెను. ఆ దీనాలాపంబులకుఁ గరుణించి రాజు "అన్నా! నాయొద్ద మధురాంబువున్నవి. ఆపదలువచ్చిన శరీరధారులకు సుఖంబు పొనరింపుటకన్న నొండుమేలు లేదు" అని తన పాత్రలోని నీరును చండాలుని పాత్రలోఁ బోసెను. తదనంతరము బ్రహ్మాదిదేవతలు రంతిదేవుని ధర్మబుద్ధికి మెచ్చుకొని పుష్పవృష్టి గురిసిరి. చండాలరూపంబునన్న విష్ణువు ప్రత్యక్షమయ్యెను; తొల్లింటి విప్రుడు మహేశ్వరుఁడయ్యెను. శూద్రుఁడు బ్రహ్మయై తోఁచెను. ఆ నరేంద్రుఁడు అందఱకు నమస్కరించి వారల కేమియు నడుగక నారాయణునిఁగొల్చి మాయాపారద్రష్టుఁడగుచుఁ బరమపదంబు నొందెను.

## ★ యయాతి చరిత్ర ★

## (12)

పూర్వము నహుషుఁడను రాజవరేణ్యునకు యతియు, యయాతియు, సంయాతియు, నాయాతియు, వియతియు, కృతియు నను నార్గురు పుత్త్రులు జన్మించిరి. అందు నహుషుఁడు రాజ్యపాలనము పరమాత్మ బోధకు నడ్డని యెఱింగి తండ్రి యిచ్చినను రాజ్యము గ్రహింపక యతికిపట్టముగట్టియడవులకేఁగెను. యతియు రాజ్యము పాపమూలమని యుద్ఘాటించి రాజ్యభోగముల త్యజించి వానప్రస్థమును గైకొనియెను. తదనంతరము యయాతి రాజ్యమందాసక్తిగొని తన సోదరులకు రాజ్యభాగమొసంగి ధర్మానువర్తియై ప్రజలఁ బరిపాలించుచుండెను. కొండొకనాఁడు వన్యమృగములు విజృంభించి పౌరులకు నానాకష్టములఁ గలిగించెను. వాని వన్నింటి నుక్కడంచుటకు సర్వసేనా సమన్వితుఁడై మృగయార్థము ఘోరారణ్యములకుఁ బయనమయ్యెను.

రక్కసుల మంత్రియగు శుక్రాచార్యునకు దేవయానియను కూఁతురుండెను. ఆమె మిక్కిలి అందకత్తె; సుగుణ సంపన్నురాలు. ఒక్కనాఁడా దేవయానియు రక్కసుల రేని కుమార్తెయగు శర్మిష్ఠయుఁ గలసి వినోదముకొఱకై యడవులకేఁగి యచ్చట నొక సరోవరంబును బొడఁగాంచి జలక్రీడలాడుటకొఱకు తమ చీరలను దరిమాఁట బెట్టి సరస్సరము నీరములఁ జల్లుకొనిరి. అత్తఱిఁ బరమేశ్వరుఁడు గిరిజా తనూజతోడ నందినెక్కి యాకాశమున పోవుచుండం గాంచి సిగ్గుపడి లేచి శర్మిష్ఠ కట్టుకొనఁబోయి పొరపాటున దేవయాని చీరను గట్టుకొనెను. అందులకు దేవయాని యలిగి తోడివారలను జూచి "మేము బ్రాహ్మణులము. అందును భృగుకులోత్పన్నులము. శర్మిష్ఠతండ్రి వృషపర్వుఁడు మా తండ్రికి శిష్యుఁడు. ఈ కారణమ్ము మరచి యీ కడఁతి నా వసనము గట్టెను. ఎంత అపచారము" అని నిందించెను. ఈ మాటలకు శర్మిష్ఠ కోపించి "ఓ భిక్షుకి! నీవృత్తి యెరుఁగక గర్వముతోఁ బలుకుచున్నావు. కాకులరీతి మాయుద్యానముల మాయింట నర్థించి యెల్లవేళల వేచియుండెదరు" అని పలుకులు చెప్పి కట్టతోఁ గొట్టఁబడిన ప్రాఁతుపాముచలె రెగిసి యా యాచార్య పుత్త్రికను అచ్చోటి బావిలోనఁ ద్రోచి పుట్టింటికిఁ బోయెను.

ఆ సమయమున వేటకు వచ్చిన యయాతి యచ్చట స్త్రీ ఎలుంగును నాలకించి బావిలో దిసమొలతో విలపించుచున్న దేవయానిఁ గాంచెను. ఆమె పరిస్థితి వీక్షించి కరుణించి తన యుత్తరీయమును బావిలోనికి విసరెను. దేవయాని నావసనమును గట్టుకొనఁగా రాజు తన చేయూతనిచ్చి బావిలోనుండి యామెను ఉద్ధరించెను. అంత నాతనిఁజూచి దేవయాని "ఓ నృపాలా! నా పాణిని గ్రహించిన కారణంబుచే నీవే నాకు భర్తవు; కూపములోఁబడి నాపోవు నాకు దైవమే నిన్నుఁ బతిగాఁజూపెను. బృహస్పతి సుతుఁడైన కచుఁడు నా శాపమునకు మాఱు శపించిన హేతువుచే నాకు బ్రాహ్మణుఁడు భర్త గాఁడు. నన్ను పరిగ్రహింపుము" అని వేడుకొనెను. యయాతి మహారాజు హృదయము కరఁగిపోయెను. బ్రాహ్మణి పరిణయము క్షాత్రియమునకు కాకున్నను దైవోపపాదంబని యియ్యకొని యరిగెను.

అప్పుడు దేవయాని దిగ్గునఁగా వేచ్చుచుఁ దండ్రియొద్దకుఁబోయి జరిగిన యుదంతమును విన్నవించెను. శర్మిష్ఠ తన్నాడిన దురుసుమాటలను పూసగ్రుచ్చినట్లు చెప్పఁగా గురుఁడగు శుక్రాచార్యులు కోపించి క్రూరాత్ముల మందిరములఁ బౌరోహిత్యముచేయుటకంటె వడవులకుఁబని తపోవృత్తినుండుట మేలని తలంచి కూఁతును గొని పురము విడిచిపోవుటకు యత్నించెను. గురుఁడాకలిఁదొలఁగుటవిని వృషపర్వుఁడు ఆచార్యుని యడుగులపైఁబడి మన్నింపుమని ప్రార్థించెను. "శర్మిష్ఠ ఆమె పరిచారికలు నా పుత్త్రికకు భృత్యులుగా నుండిన నేనిచ్చటనుండెదను" అని శుక్రుఁడు చెప్పఁగాఁగార్యార్థ గౌరవంబును బరికించి వృషపర్వుఁడందులకు సమ్మతించి, శర్మిష్ఠను దత్పరిచారికలతో దేవయానికిఁ బరిచర్య చేయుటకు వెంటనేపంపెను.

పిదప శుక్రుఁడు యయాతినిఁబిలిచి దేవయానిని ఆపెళ్ళియ్యలనుబంపుచు "నరేంద్రా! ఎన్నఁడుగాని శర్మిష్ఠను నీశయనంబునఁజేర్ప వలదు" అని కఠినముగా శాసించెను. కొంత కాలమునకు దేవయానికి యదుతుర్వసులను పుత్త్రులుఁ గలిగిరి. ఒకనాఁడు దానవేశ్వరుని కూఁతురగు శర్మిష్ఠ యౌవనవతియైన యయాతికిఁ గాన్పించి యాత్మపతిగా నాతని వరించఁగా బుద్ధిహీనుఁడై రాజు ఆమెకోర్కెఁ దీర్చెను. ఆ సుర పుత్త్రి తనభర్తవలన గర్భముదాల్చెనెఱింగి దేవయాని యలిగి తండ్రికీ యుదంతము దెలిపి ఫోయనచేడ్చెను. శుక్రుఁడు కనలి ముదిమికలుగునట్లు యయాతికి శాపమిచ్చెను. అప్పుడు యయాతి శుక్రునికడకుఁబోయి "బ్రహ్మర్షి వర్యా! నేనింకను నీ పుత్త్రికయందుఁ గామతృప్తి నొందనైతిని; ఎవ్వనికైనను నీ ముదిమి యొసఁగి వానిప్రాయం బేనుగొనునట్లు వరమిమ్ము" అని దీనాతిదీనముగా వేఁడుకొనెను. అందులకు శుక్రుఁడు సమ్మతించెను. అప్పుడు యయాతి జ్యేష్ఠపుత్త్రుఁడైన యదునిఁజేరి "వత్సా! నన్నావరించిన ముదిమినిఁగొని నీ జవ్వనంబు నాకిమ్ము; కామేచ్ఛఁదృప్తి నొందని నేను గొన్నియేండ్లు రమింతు" నని యడుగఁగా నతఁడు నిరాకరించెను. అప్పుడు కడగొట్టు కొమరుఁడైన పూరునిఁబిలిచి ప్రాయముకొఱకు యాచింపఁగా నతఁడు తండ్రినిఁగాంచి "నరేంద్రా! తన్నుఁబుట్టించిన తండ్రికెవ్వఁడు ప్రత్యుపకారము చేయఁ జేర్చు? సుగతినిఁగాంక్షించు సత్పురుషులకుఁ దనతండ్రి చెప్పినపని యొనర్చిన పరము సిద్ధించునుగదా? తండ్రి మనమ్మునఁదలంచిన దానింబూనర్చు కుమారుఁడుత్తముఁడు; చెప్పినను జేయనివాఁడు పరమనీచుఁడు; తండ్రిమాట జవదాఁటి మాతాదుపుత్త్రుఁడధముఁడు. కావున నీ ముదిమి నాకొసఁగి నా యౌవనము స్వీకరింపుమని" నుడివెను. పూరుదత్త యౌవన విలాసభాసురుఁడైన యయాతి నరేశ్వరుఁడు సప్తద్వీపములేలుచు దేవయాని శర్మిష్ఠలతో సుఖములఁ దేలియాడుచుండెను. పెద్దకాలమునకు యయాతి నానాధ్వరములను జేసి సర్వదేవమయుఁడు సర్వయజ్ఞమయుఁడు సర్వాంతర్యామియగు నారాయణునిఁగొల్చెను. 'సంసారమున నీశ్వరాధీనులైన ప్రాణుల సంయోగవియోగంబులు మాయావిరచితంబులని తెలిసి వ్యక్తదృష్టాంతమున జగంబసత్యమని యూహించి యయాతి సర్వసంగముల నిరసించెను. అంత పూరుని తరుణిమ యతనికిచ్చి తన ముదిమింగొని పూరుని రాజ్యాధిపత్యమొసంగి దేవయానితో వనాంతరములకేఁబోయి నిశ్చలముగా హరిని ధ్యానించి యాత్మలింగమును వ్యజించెను.



'జమీన్ రైతు' పాఠకులకు రామాయణ కథామృతాన్ని ప్రాశించిన రచయిత్రి

శ్రీమతి కొలకుల సావిత్రి


కాకర్ల
కామాక్షయ్యగారి పక్షవాతనివారణి దివ్యౌషధి

(1) మా 'భువనేశ్వరి' గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, ముఖవాతం, చచ్చు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడుమార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.

(2) అమోఘమైన ఓషధి ఫిరంగిరోగం, మధుమేహమును గ్యారంటీగ పూర్తిగా నివారించి, తిరిగి రాకుండా చేయును. పూర్తి కోర్సు 3 మాసములు. 1 మాసమునకు ఔషధ క్రియం రూ. 20/- లు. అడ్వాన్సుగా రూ. 5/- లు పంపవలెను.

"ఆయుర్వేద కేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య

[illegible] ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, [illegible]




## ● సోషలిజమని గట్టిగా నినదించి ఎన్నికలలో గెల్వ దలచుకున్నవారికి బ్రిటిష్ఎన్నికలు పెద్దహెచ్చరిక!
## ● ఒక సర్వసాధారణ జాతీయ సమస్యపై నిర్ణయం తీసుకోవడానికి యింతటి సుదీర్ఘ ప్రయాణాలా?
## ● కెయిరో-బాగ్దాద్-జెరూసెలం ఒప్పందం కావలెను

బ్రిటిష్ ఎన్నికలలో టోరీలు గెల్చిండే లేబరు—శర్వ్యాపారాల వాదులైన పరాధీనులకు. విరోధివర్గంలోవుండి, అనగా ఎదటిపక్షంగా వుండి, లేబర్ పార్టీ చేయగల ఆందోళన, సాను భూతి, సాయం మిక్కుటం. వీరి హడావిడి వల్ల పరిపాలించే టోరీ లేక కన్సర్వేటివ్ పార్టీ కాస్త జాగ్రత్తగా మెసలుకుంటుంది. ఇండియా—బర్మా వగైరాల స్వాతంత్ర్య ప్రసాదం లేబర్ హుకూమత్ వల్లనే లభ్యమైనదనుకోవడం అతిశయోక్త్యలంకారాలతో కూడిన విషయం.

కాని, లేబర్ పార్టీకి దక్కిన ఈ యోగ్యతన్నీ, దాని సోషలిజం, దాని పలుకుబడి, దాని చాకచక్యం, పరిపాలించే పార్టీని నిందించడానికి దొరికిన అవకాశాలు — ఇవన్నీ కూడా ఆపార్టీని గెల్పించలేక పోయినవి. కమ్యూనిస్టుపార్టీ చేతిలు గొప్పగా, గంభీరంగా ప్రసంగించినారుగాని పర్యవసానం వారు నిలబెట్టిన 18 మంది ఓడిపోయినారు. మొత్తం వోట్లలో 8.వ భాగంకూడా రాలేదు గనక ఒక్కరికి మినహా అందరికి డిపాజిట్లు పోయినవి. బ్రిటిష్ ప్రజలు సోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీలను పైవిధంగా సత్కరించారు.

ఇందుకు హేతువు? సోషలిస్టుల, కమ్యూనిస్టుల వాదస్తాలు, ఎన్నికలఅనుభవం, శాంతియుతజీవనంయొక్క అనుభవం, చైతన్యంవుండే ప్రజలను కూడగట్టుక రావడానికి సదుద్దేశ్యాలు, ఎదటివానిని గట్టిగాతిట్టడం, నినాదాలతో వాయుమండలాన్ని నింపడంచాలవు.

ప్రజలు పార్టీలకు చెందివుండరు. పార్టీల నడకలనుగమనిస్తూవుంటారు. ఆదర్శవాదాలు వారిని ఆకర్షించవు. ఎన్నికలు జరిగే సమయములో తమ కెవరిని బలపరిస్తే మంచిదని తోస్తుందో వారిని బలపరుస్తారు.

సోషలిజం అని గట్టిగా నినదించి ఎన్నికలు గెల్వదలచుకున్న వారికిది పెద్ద హెచ్చరిక. దీని భావం సోషలిజం వద్దంటే విజయం తథ్యమని కాదు. సోషలిజం అంటూ కేకలుగాని అందులో మునిగింతకంటె ఒరిగేదేమున్నది అని ప్రజలు భావిస్తే, సోషలిస్టుపార్టీని ద్వేషించకుండా, మరొక పార్టీకి వారు వోటు చేయవచ్చును. ఇది సంభవం.

మన కాంగ్రెసుపార్టీ పక్షాన బ్రిటిష్ ఎన్నికల పరిశీలనకు వెళ్లిన శ్రీ హరిశ్చంద్రహెడా (హైదరాబాద్ M. P.) ఏమని చెప్పబోతు యున్నాడో?

బ్రిటిష్ ఎన్నికల పర్యవసానపు తాత్పర్యం రాజాజీకి అర్థమైనట్లు, మనదేశంలో మరెవ్వరికి బోధపడదని తోస్తుంది. తస్మాత్! జాగ్రత, జాగ్రత!

• • •

ఈ ప్రదక్షిణానికి అంతెక్కడ? ఒక సర్వసాధారణమైన జాతీయ సమస్యపై నిర్ణయం తీసుకోడానికి యింతటి సుదీర్ఘ ప్రయాణాలా? ఇందులోని మర్మమేమిటి?

భారతదేశంలో వర్తించేది ప్రపంచ కమ్యూనిస్టుద్యమం (పార్టీగా అది యిప్పుడు కన్పించడంలేదు) యొక్క ఒక శాఖ. అంతేగాని అది భారత కమ్యూనిస్టుపార్టీ కాదు.

చైనా కమ్యూనిస్టుపార్టీ అజ్ఞాతవాసం, అరణ్యవాసం చేసినపుడు చూపిన స్వాతంత్ర్యాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ చూపలేక పోతున్నది. ఇండియా—చైనా గొడవలలో రష్యాధోరణి చూపు, చైనాది పరేపరి (?), భారత క. పార్టీలో భిన్నాభిప్రాయం కలిగింది.

ఈ సందరగోళాన్ని తొలగించుకోడానికి పార్టీ నేతలు పెకింగ్ — మాస్కో — పెకింగ్ — ఢిల్లీ — మాస్కో — పెకింగ్ — మాస్కో — ఢిల్లీ ప్రయాణాలెన్నని చేస్తారు?

అసలీ క. ఉద్యమం జాతీయంగా ఉద్భవించిన పక్షాల స్వతంత్ర సమాఖ్య కాదు. పైనుంచి వచ్చిన తత్వాన్ని జాతీయంగా రూపొందించడానికి జాతీయశాఖలేర్పడినవి. ప్రపంచపక్షం అనేది రద్దుచేయబడింది గనక, అవసరం వచ్చినపుడు ప్రాంతీయంగా పైనా ముఖ్యులు కూడి చర్చించుకోక పోతే, క. ఉద్యమం ఒక దారికి, జాతీయ పక్షాలు మరొక దారికి పోగలవు.

కమ్యూనిజం అనేది ఒక ప్రాపంచిక తత్వముగా వుంటూ, కమ్యూనిస్టుపార్టీలన్నిటి పక్షాన ఒక సమైక్య సంఘటనద్వారా ఒక పత్రిక నడుస్తూ, కమ్యూనిస్టురాజ్యాలచేతిం వర్ధిల్లుతుండగా, కేవలం జాతీయంగా ఒక క. పార్టీ సంచరించగల్గడం అసంభవం.

అటువంటప్పుడు ఏ దేశంలో ఆ పార్టీ దేశీయమైన విషయాలపై నిర్ణయించుకోగా, ఆ నిర్ణయాన్ని యితర సోదరపక్షాలు, రాజ్యాలు అంగీకరించగల్గడం ఉత్తమమైన మార్గం. కాని, చైనావంటిరాజ్యం నిందింపబడినపుడు, దానిని దేశీయ సమస్యగా పరిగణించగల ధీశక్తి కలగడం సామాన్యమా?

చైనా—భారత క. పార్టీలు, నవ చైనా రాజ్యం ఈ సరిహద్దు గొడవలో పెద్ద దెబ్బ తిన్నవి. తత్వాలయుద్ధంలో, ప్రజల మానసాలను జయించడానికి నిత్యం జరిగే మహోత్తర సంగ్రామంలో అపూర్వంగా చైనా—ఇండియా కామ్రేడ్స్ పరాజయం పొందినారు.

• • •

ఇరాక్ ప్రధాని కాశ్సింకెవరయి? అరబ్బులలో అరబ్బుల కెన్నాళ్ళవైరం? నజర్ చాకచక్యంచూపి, ఇరాక్ భాయీలను కట్టుకుని, కమ్యూనిస్టులను అణచివేస్తున్నట్లు ఆర్భాటం చేయక వారి నెక్కడుంచవలెనో అక్కడే వుంచుతూ, ప్రపంచంలోని యిరు పక్షాల పాలకవర్గాలతో మైత్రిని నటిస్తూ, తాటస్థ్యాన్ని అవలంబిస్తూ, కార్యసాధన చేయవలెను. లేకపోతే అరబ్బులకు మళ్లీ తిప్పలుతప్పవు.

—కొరవ 10.వ పేజీలో

### బి. యస్‌సి. డిగ్రీ పొందిన ప్రభుత్వ జవాను

అక్టోబరు 5 తేది జరిగిన కేరళ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో డిగ్రీలుపొందిన వారిలో, ప్రభుత్వ ముద్రణాలయంలో పనిచేస్తున్న ఒక జవాను - యోసఫ్—గూడా వున్నాడు!

విశ్వవిద్యాలయాధ్యక్షునినుండి తన బి. యస్‌సి. పట్టమును స్వీకరించుటకు యోసఫ్ వేదిక వద్దకు పోతుండగా, అతని సహపాఠులు, సహచరులు దిక్కులు పిక్కటిల్లేటట్లు కరతాళధ్వనులు గావించారు. ఈ జవాను తన విద్యాభ్యాసాన్ని యింకా కొనసాగిస్తాడట.

## ప్రధాని నెహ్రూ వచ్చినరోజు— రాజు ఓటమినాటి సంచలనంగూడా లేదు!

ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆంధ్ర పర్యటన యీసారి చప్పచప్పగా జరిగిందనిపిస్తోంది. వి. బి. రాజు నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో 'వందేమాతరం' కాంగ్రెసును ఓడించి గెలిచినపుడు జరిగిన వేడుకతో పోల్చిచూస్తే, ప్రధాని నెహ్రూ హైదరాబాద్ రాక యెవ్వరినీ కదిలించినట్లనిపించదు. నిజాంకాలేజీ ఆవరణంలో జరిగిన నెహ్రూ బహిరంగసభకు, రామా, రామా, ఆంధ్రప్రదేశ్ కే అపకీర్తిదాయకమన్నట్లు, 20 వేలమందికూడ వచ్చివుండలేదు! వరంగల్ సభకు కాస్త జనం హెచ్చే అయినా, తోడుకోళ్ల పాడ్ నగర్, వనపర్తి సభలు, నాగార్జునసాగర్ వద్ద సంచలనం అంతా చూస్తే, అధికార ఆడంబరంతప్ప, ప్రజాసంబరం ఉండవలసినంతగా లేదని, కారణమేదైనా, కరుడుగట్టిన నెహ్రూ భక్తుడు సైతం అంగీకరించకతప్పదు.

రాజాజీ పుణ్యమా అంటూ, నెహ్రూకు ప్రజాదరణ తగ్గుతున్నదా అనిపిస్తోంది. అయినా ఇదంతా స్వతంత్రపార్టీ విజయంగా మాత్రందృష్టించడానికి వీలులేదు. బ్రిటన్‌లోవలెనే, యిక్కడకూడ 'రాజకీయ స్తబ్ధత' ప్రవేశించినట్లుంది. తగినట్లుగానే ఆంధ్రలో కాంగ్రెసు కేవలం అధికార మాత్రాంకితుల పిడికిటి ముద్దలాయి పోతున్నది. ఇది ముమ్మాటికి కాంగ్రెసుకి రానున్న ప్రమాదానికి సూచన అనిపిస్తోంది.

ఏమైనా ఒకటిమాత్రం నిజం. మాటలలో నెహ్రూ వెనకటివేమీ తీసిపోలేదు. ప్ర

### రాజధాని కబుర్లు

*** భరణీకాంత్ ***

చోటా స్వతంత్రపార్టీ మీదకు ఒంటికాలి మీద దూకటమే! ఏ సభలలోనూ దాని యూసుయెత్తకుండా ఉపన్యాసం ముగించలేదు. ఇదంతాచూస్తే, మొక్కగావున్న దశలోనే గోటితో తుంచే ప్రయత్నమనిపిస్తోంది. మరోవిధంగా 1962 లో జరిగే ఎలక్షన్ ప్రచార కార్యక్రమానికి యీ నెహ్రూ యాత్రే ప్రారంభమనిపిస్తోంది. ఏమైనా, యీ సభలు 1962 ఎన్నికల పరిస్థితికి చిహ్నమయితే, కాంగ్రెసు భవితవ్యం భయంకరమే. గెలుపెవరిదనేది వేరేవిషయం. ఈ పరాజయంలోనుంచి కాంగ్రెసు యిప్పటికైనా కండ్లుతెరచి, తాంత్రికధోరణిలోగాక, ప్రజాతంత్ర ధోరణిలో ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజాసంస్థాపాలనను సాగించటం మంచిది.

• • •

### 'లాగేవాడిదే రిక్షా'

హైదరాబాద్ నగరంలో రిక్షాల గొడవ చాలవుంది. నడిరోడ్లమీద నడిచే పాదయాత్రికులదృష్టితో చూస్తే, దీనంతటి ప్రమాదకరమైన వాహనం యీ జంటనగరాలలో మరొకటిలేదు; పుండకోరు అనిపిస్తుంది. జీవనోపాధిదృష్టితో చూస్తే, ఇంత స్వల్ప పెట్టుబడితో, అంత ఎక్కువమందికి ఉద్యోగవసతి సాయాలు కలిగించే సాధనమింకొకటి కన్పించదు యిప్పట్లో. ఇది రిక్షావాలా దృక్పథం.

ఇక వాహనసాధనాల దృష్టితో చూస్తే, బస్సులకన్నా ముందుగానే గమ్యస్థానానికి చేర్చగల చవుకవాహనం, యింతకన్నా యీ జంటనగరాలలో, కాదు-యావద్భారతంలో కూడ, కన్పించదు.

మొత్తంమీద రిక్షాలమీద, రిక్షావాలాల మీద నవయువతీయువకులనుంచి తాతఅవ్వలవరకు అందరికీ యేదోఒక కారణాన మోజే! ఇక-బడికెళ్లే పిల్లలసంగతి ప్రత్యేకంగా చెప్పాలసిందే. ఒక్కొక్క రిక్షాలో, పాఠశాలకు బయలుదేరివెళ్లే సమయాలలో

—కొరవ 10.వ పేజీలో



# కోవూరు తాలూకా పంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టులకు ఘోర పరాజయాలు!

## స్టాలిన్‌గ్రాడులు, లెనిన్‌గ్రాడులనుకున్న ఎర్రకోటలన్నీ ఒకటొకటి కూలిపోతున్నవి!

— o —

## బసవారెడ్డి స్వస్థానమైన ఇందుపూరు, తలమంచి, విడవలూరు మున్నగు అనేకచోట్ల ఓటమి

కోవూరు తాలూకాలో లెనిన్‌గ్రాడులు, స్టాలిన్‌గ్రాడులనుకున్న గ్రామాలన్నిటిలో కమ్యూనిస్టులకు మామూలు ఓటమి గాదు, ఘోరపరాజయం సంభవిస్తున్నది. ఎన్నో సంవత్సరాలు గట్టిపునాదులతో నిర్మించుకున్న ఎర్రకోటలన్నీ ఒక్కొక్కటి కూలిపోతున్నవి. కడకు కోవూరు కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ బసవారెడ్డి శంకరయ్య స్వగ్రామమైన ఇందుపూరులో వీరికి ఒకే ఒక్క స్థానమొచ్చిందంటే, పంచాయతీ ఎన్నికలలో వీరికి కలిగిన పరాభవానికి వేరేనిదర్శనం అక్కరలేదు. తలమంచి, విడవలూరు, ఊటుకూరు వగైరా అనేక ముఖ్యకేంద్రాలలో వీరికి ఓటమి సంభవించింది. లేగుంటపాడులో పరాజయం పొందారు. యల్లాయపాళెంలో అసలు పోటీ ప్రసక్తిలేదు.

### ఇందుపూరు

ఇది కమ్యూనిస్టు శాసనసభ్యుని స్వస్థానం. అంతేగాదు, తాలూకా పార్టీ కార్యదర్శిగా వుండిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఏలూరు దశరథరామరెడ్డిగారి స్వగ్రామం కూడా. ఇలాంటి గ్రామంలో ఏడు స్థానాలలో ఒక్కసీటుమాత్రం వీరికి వచ్చింది. ఓటమి పొందిన స్థానాలలోకూడా తేడా కొద్దిగాదు, వందలు! అంతేగాదు, ఏలూరు దశరథరామరెడ్డిగారు విజయవంతంగా ఓడిపోయారు. శ్రీ యారబోలు శ్రీనివాసులురెడ్డిగారి వర్గానికి ఆరుస్థానాలొచ్చినవి.

ఎన్నికైన సభ్యులు:—యారబోలు శ్రీనివాసులురెడ్డి, ఏలూరు పెంచలురెడ్డి, దాసరి వెంకయ్య, షేక్ అబ్దుల్ వహాబ్, షేక్ ఖాజా సాహెబు, ఊంద్రాల సుబ్బయ్య; దగ్గలూరు సుబ్బరామయ్య (గెలిచిన ఏకైక కమ్యూనిస్టు).

### పంచాయతీ ఎన్నికల
### *** ఫలితాలు ***

### తలమంచి

ఇదీ కమ్యూనిస్టులకు బలమైన కేంద్రం. నిన్న మొన్నకూడా బసవపున్నయ్యకు ఎర్ర తోరణాలుగట్టి స్వాగతమిచ్చిన గ్రామం. వీరి బలమంతా, కమ్యూనిస్టేతరులు వూరుకున్నంతవరకేనని ఈ ఎన్నికలవల్ల తేలింది.

ఈ దఫా శ్రీ బేగూరు సుబ్బానాయుడుగారు నడుంబిగించారు. రంగంలోదిగి గట్టిగా నిలబడ్డారు. ఎనిమిది స్థానాలలో ఆరు సంపాదించారు. పోయిన రెండు స్థానాలు కూడా స్వల్పతేడాతో పోయినవి. సుబ్బానాయుడుగారితో పోటీచేసిన కామ్రేడుకు నామకార్థంగూడా ఒక్క ఓటురాలేదు. ఇది ఎన్నికాధికారికే ఆశ్చర్యం కల్గించింది. ఈ ప్రాంతంలో ప్రముఖ కమ్యూనిస్టు అయిన శ్రీ మువ్వ్యాల చిదంబరంగారు పరాజయాన్ని పొందారు. శ్రీ బొన్నా కోటయ్యగారు మాత్రం గెల్చారు.

17 తేది విజయంపొందిన సభ్యులు:— బేగూరు సుబ్బానాయుడు, నూకారత్నం శెట్టి, మీరా మొహిద్దీన్ సాహెబు, చందవరం నారయ్య, తోట రాజయ్య, వల్లెపు నారయ్య; బొన్నా కోటయ్య, తైలా వెంకటరత్నం—చివరి యిద్దరు కమ్యూనిస్టులు.

### విడవలూరు

ఇదికూడా కమ్యూనిస్టులకు ఒక బలమైన కేంద్రం. సమాధులకుకూడా సుత్తి కొడవలి అలంకరించుకునే గ్రామం. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టులతో బెజవాడ దశరథరామరెడ్డి, సోమవరపు కృష్ణమూర్తిరెడ్డి వగైరాలు చేరారు. పాతప్రెసిడెంటు, చిన్నసైజు, వుత్సాహి, పట్టుదలగల పాకం సుబ్బరామరెడ్డిగారు వీరిని అన్ని స్థానాలలో ఎదుర్కొన్నారు.

కమ్యూనిస్టువర్గం రెండుమాసాల క్రితమే కృషిప్రారంభించింది. ఎన్నికలలో వారి సర్వస్వం ఒడ్డి పనిచేశారు. తాలూకా నలుమూలలనుండి కమ్యూనిస్టు నాయకులొచ్చారు. దామరమడుగు జక్కా వెంకయ్యమొదలు, నెల్లూరు లేక రాయప్పవరకు అరుదెంచారు. డబ్బు వుపయోగించారు. ఇంత శ్రమకూ, యింత కష్టానికి, యింత కృషికి పాపం! వారికి దక్కింది రెండుస్థానాలు మాత్రమే. తక్కిన ఆరు సుబ్బరామరెడ్డివర్గం పొందినది.

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కనుపూరు సుబ్బారావు, సభ్యుడు మారెర్ల మాధవాచార్యులు గారలుకూడా ఓడిపోయారు.

ఎన్నికైన సభ్యులు:— పాకం సుబ్బరామరెడ్డి, దాసరి వీరాస్వామి, యేటేటి వెంకయ్య, కందాపు వెంకటేశు, పేరిశెట్ల వెంకయ్య, యెల్లు శేషయ్య; గోళ్ళ పెదసుబ్బయ్య, దేవరం రామప్రసాద్ రెడ్డి. చివరి యిద్దరు కమ్యూనిస్టులు.

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా దాదాపు రైతువర్గమంతా నిలబడడం అభినందనీయం.

—తప్పెటేల కృష్ణమూర్తి.

### ఊటుకూరు

ఏ. సి. సుబ్బారెడ్డిగారి రాజీని త్రోసిపేసినా, ప్రజానిర్ణయతూకంలో సైన నిర్ణయాన్ని తప్పించుకోలేకపోయారు— కోవూరు తాలూకా ఊటుకూరువారు!

15 తేది తీవ్రంగా జరిగిన పోటీలో శ్రీ రామరెడ్డి కృష్ణారెడ్డివర్గంవారికి నాలుగు, కమ్యూనిస్టులు, వారి సానుభూతిపరులకు కలిసి నాలుగుస్థానాలొచ్చినవి.

కృష్ణారెడ్డివర్గం:— రామిరెడ్డి లక్ష్మారెడ్డి, నేల రమణయ్య, పుచ్చలపల్లి చంద్రారెడ్డి, రామిరెడ్డి కృష్ణారెడ్డి.

కమ్యూనిస్టువర్గం:— బెజవాడ పేరారెడ్డి,

—కొరవ 9వ పేజీలో

### సూళ్లూరుపేటలో చక్కెర వీశ రు. 3/8.

సూళ్లూరుపేటలో చక్కెర వీశ రూ. 3-8-0 లకు అమ్ముతున్నారు. అదిగూడా ధారాళంగా దొరుకుటలేదు. తాలూకా కేంద్రమైన యిచ్చటనే యిల్లా వుంటే, యిక పల్లెల విషయం చెప్పవలెనా? కావున ప్రభుత్వం యీ విపరీత ధరను అరికట్టి, చక్కెరఅందరికి లభ్యమగునట్లు చూచుటకు ప్రతితాలూకా కేంద్రంలో ఒకడిపోను పెట్టవలెను. బియ్యంగూడా ఆ డిపోద్వారానే చౌకధరకు అమ్మించవలెను.

—యం. యం. పద్మానందం.

## పల్లెలు ★ ★ ★

## కోడూరురోడ్డు వైభవాన్ని చూచారా?

కోడూరురోడ్డు వైభవాన్ని చూచారా? యీరోడ్డు రోడ్డు రూపాన్నే కోల్పోయి, బస్సులను, ప్రయాణీకులను ప్రాణం తీస్తున్నది. రోడ్డు పాడవుతాపోతే చెడిపోయిన బస్సులు, ఇరుసులు విరిగిపోయిన బండ్లు ఫర్లాంగుకొకటి ప్రత్యక్షమౌతవి. రోడ్డుకు గులకేమో సంవత్సరంనుండి అప్పుడప్పుడూ తీరుకైనపుడు తోలుతూనే వున్నారు. కాని రోడ్డువేసే ప్రయత్నం మాత్రం కనుపించడంలేదు. రోడ్డులో సగం చోటును ఆక్రమించుకొని, రాకపోకలకు ఆటంకం కల్గిస్తున్న గులకగుట్టలనుజూచి ప్రయాణీకులకు కడుపు నిండవలసిందేగాని, రోడ్డు బాగుపడే సూచకం వున్నట్లులేదు.

బస్సులు సరిగా నడపరని మాకు యజమానుల మీద ఆరోపం; అడుగడుగుకు ఏదో ఒక భాగం విరిగిపోతూ కష్టం నష్టం కల్గిస్తున్న అధ్వాన్నపు రోడ్డుమీద వారికి ఆగ్రహం! మా అసౌకర్యము, బస్సు యజమానుల బాధ ఏలోకానికీ తీరేమార్గం కనుపించడంలేదు.

హైవేస్ శాఖా! ఇకనైనా రోడ్డు వేసే ప్రయత్నం చేయకూడదూ?

* * *

కోడూరురోడ్డునుండి పోట్లపూడి బ్రాంచిరోడ్డులో అయిదు ఫర్లాంగులు తారురోడ్డు శాంక్షను అయిందని పోయిన యేడాది విన్నాము. కాంట్రాక్టరు ఒకటి రెండు లారీల సన్నగులకకూడా తోలారు. పూర్తి అగుటకు యెన్నియుగాలు కావలెనో కాలం!

విలుకానిపల్లెవద్ద తూము ప్రమాదస్థితిలో వున్నది. అచ్చటరోడ్డు సగంకూడా లేదు. వున్నదానిలో మోకాటిలోతు పగులు. ఇదీ మా స్థితి!

—కోడూరు ప్రయాణీకుడు.

### తుమ్మగుంట అగ్నిప్రమాదం

కనిగిరి మజరా తుమ్మగుంటలో 1 తేది అగ్నిప్రమాదం సంభవించి, 70 యిండ్లు కాలిపోయినవి. అన్ని యిండ్లలో ఏవీ కాపాడబడలేదు, పూర్తిగా నష్టమైనవి. శాసనసభ్యుడు శ్రీ యల్లమందారెడ్డి సహాయ కార్యక్రమం చేశారు. ప్రభుత్వంగూడా యీ అగ్నిప్రమాద బాధితులకు సహాయపడవలెను.

—వై. వి. ఆర్.

### సర్వేపల్లి చక్కెర కరువు

నాలుగునెలలనుండి యీ గ్రామంలో చక్కెరకు కటకటగా వున్నది. ప్రజలు చాల యిబ్బంది పడుతున్నారు. కలెక్టరుగారు ఏదైనా ఏర్పాటుచేయుడం అవసరం

—గ్రామస్థుడు.

—కొరవ 11వ పేజీలో


## శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

20-11-59 తేదిన తిరుపతినుండి, శ్రీరంగం - ధనుష్కోటి - రామేశ్వరం - కన్యాకుమారి - పళని వగైరా 45 క్షేత్రములు దర్శించు

సంపూర్ణ దక్షిణదేశ యాత్ర

రెండుపూటలు శుచియైన బ్రాహ్మణ భోజనమున్నూ, స్నాన దర్శనాదులకు పోవు రిక్షాబండి, గుర్రంబండి చార్జీలున్నూ, కూలీలఖర్చులున్నూ, సత్రములబాడుగలు వగైరాలతో సహా. } రు. 125 లు మాత్రమే

కెపాసిటీకి మించి బుక్ చేయము. కొద్దిసీట్లు మాత్రమే కలవు. వివరములకు:-

ప్రొప్రైటరు:- K. S. చౌదరి, బి. ఏ. తిరుపతి, చిత్తూరుజిల్లా.

Wear
City Dresses
for Style
TRUNK ROAD — NELLORE

# వార్తలు-వ్యాఖ్యలు

## ● భారత్-పాకిస్తాన్ సరిహద్దుల సంప్రదింపులు

సరిహద్దు సమస్యలపై ఇండియా పాకిస్తానులమధ్య సంప్రతింపులు సామరస్యంగా జరిగినవి. ఇవి ఉభయదేశాలమధ్య ఒప్పందానికీ, సత్సంబంధాలకు దారితీయగలవని ఆశింపబడుతున్నది.

## ● చైనానుండి కమ్యూనిస్టులచే క్రొత్తప్లానుదిగుమతి

పెకింగ్ ఉత్సవాలకు వెళ్లిన ఇండియా కమ్యూనిస్టు నాయకులు, చైనా సోవియట్ అధినేతలతో చర్చించి, క్రొత్తప్లానులతో, తిరిగివచ్చారు.

సరిహద్దు సమస్యలపై ఇండియా — పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలమధ్య యీవారం ఢిల్లీలో జరిగిన చర్చలలో తొలిఘట్టం సమాప్తమైంది. ఉభయ ప్రతినిధివర్గాలు తూర్పుపాకిస్తాన్ రాజధాని ఢక్కాకు వెళ్లారు. అక్కడనుంచి అస్సాంలోని షిల్లాంగుకువెళ్లి, మళ్లీ ఢిల్లీచేరుకొని, తమ సంభాషణలకు తుదిరూపమిస్తున్నారు. ఉభయులమధ్య చర్చలు సద్భావంతోను, సామరస్యంగాను జరిగినవి. ఇవి ఒప్పందం కుదుర్చుకోవడానికి సఫలీకృతం కావచ్చుననే ఆశాభావం, పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు హోంమంత్రి జనరల్ షేక్, భారత ప్రతినిధివర్గ నాయకుడు కేంద్ర సరఫరా మంత్రి స్వరణ్ సింగ్ వెలిబుచ్చారు.

ఇండియా పాకిస్తానులమధ్య వేలకొలది మైళ్ల పొడవున సరిహద్దుల నిర్ణయం కావలసివున్నవి. సరిహద్దు గీతలు స్పష్టముగా గీయకపోవడంచేత తగాదాలు చెలరేగి సరిహద్దుల అతిక్రమణలు, ఆక్రమణలు, సరిహద్దుల కాపలా సైనికులమధ్య కాల్పులు నిత్యకృత్యమయ్యాయి. వీటివల్ల ఉభయరాజ్యాలమధ్య వైషమ్యాలు పెరిగి ఉద్రిక్తత ఏర్పడుతుండినది. భారతప్రధాని శ్రీ నెహ్రూ పాకిస్తాన్ అధ్యక్షుడు ఢిల్లీలో సమావేశమైనప్పుడు, ఉభయదేశాలు కలహించుకుంటుంటే ఉభయులకు నష్టం సంభవించక తప్పదని గ్రహించారు. నష్టపడేదానికంటే సంప్రదింపుల ద్వారా సరిహద్దు సమస్యలను పరిష్కరించుకోవడం మంచిదనీ; ఈ ఉభయదేశాలమధ్య గతంలో ఏమిజరిగినా, ఇకమీదటమాత్రం ఉభయశ్రేయోదాయకమైన సంబంధాలను పెంపొందించుకోవడం అవసరమని భావించారు. తత్ఫలితంగానే యీ సంభాషణలు జరుగుతున్నాయి. భారత–పాకిస్తాన్ దేశాల ప్రతినిధులు కలసి సామరస్యంగా చర్చించుకొనివుంటే, యీ సమస్యలన్నీ ఏనాడో పరిష్కారమైవుండేవి. ఎట్టకేలకు యీనాడు జరుగుతున్న చర్చలలో సద్భావం, సామరస్యం ద్యోతకంగావడం హర్షించదగ్గ విషయం. ఇట్లే ఆర్థికసమస్యలపైన, కాల్వనీటి తగాదాలపైన జరుగుతున్న చర్చలలో కూడ సద్భావం ప్రతిబింబించింది. ఉభయదేశాలు ఒప్పందం కుదుర్చుకోగలవనీ, సత్సంబంధాలు, మైత్రీభావం పెంపొందగలవని ఆశింపబడుతున్నది.

## కమ్యూనిస్టుల క్రొత్తప్లాను

చైనా కమ్యూనిస్టు రాజ్య దశవార్షికోత్సవాలకు పెకింగుకు వెళ్ళిన (ఇండియా ప్రభుత్వం ఆహ్వానింపబడలేదు!) భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ నాయకుడు అజయఘోష్ చైనా, మాస్కో యాత్రలు ముగించుకొని స్వదేశాగమనంచేసి, కొన్ని పత్రికలవారితో మాట్లాడుతూ, భారత చైనాలమధ్య సరిహద్దు వివాదాన్ని సంప్రదింపులద్వారా సాధ్యమైనంత త్వరలో పరిష్కరించుకోవా

—కొరవ 12-వ పేజీలో



● పై చిత్రం:- సుందరమైన మాండూ కోటలోని నీలకంఠ ఆలయం. ఇది మొదట శివాలయంగా వుండి, అక్బరు కాలంలో మొగలుల వేసవి విలాస కేంద్రంగా మార్చబడి, తర్వాత మహారాష్ట్ర పీష్వాలపాలనలో శివలింగం పునఃప్రతిష్ఠించబడి, నేటికిశివాలయంగా వున్నది. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య తదితర ఆదివాసి విచారణ సంఘ సభ్యులు దేవాలయ ముందుభాగంలో నిలబడివుండడం చిత్రంలో చూడవచ్చు

● ప్రక్క చిత్రం:- కేంద్రపురాతత్వ శాఖవారిచే 'నీలకంఠ' ప్రాభవాన్ని వివరిస్తూ నెలకొల్పబడిన బోర్డులవద్ద శ్రీ రాఘవయ్య.




మధ్యప్రదేశ్ - 3

# చరిత్రప్రసిద్ధమైన మాండూకోట

## కాళిదాసు మేఘసందేశాన్ని యిచ్చటే రచించాడట

—— o ——

### మొగల్ చక్రవర్తుల కాలంలో వేసవి విలాసకేంద్రంగా ఎంతో గౌరవాదరాలుపొందిన ప్రదేశంగూడా!

* శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య *

మధ్యభారతంలోని దొంగగుంపుల నాయకుల ప్రస్తావన ముగించక పూర్వము వారిలో ఒకరికి ఇటీవల కల్గిన గొప్ప చిక్కునుగూర్చి వ్రాయవలసియున్నది. మధ్యప్రదేశ ప్రభుత్వం కొన్నాళ్లక్రిందట అనేక హత్యలకు చేసియున్న, బి. ఏ. ప్యాసైన అమృతలాల్ అను గజదొంగను ప్రాణంతోగాని, శవంగాని కట్టితెచ్చినవానికి 20 వేల రూపాయల బహుమానాన్ని వాగ్దానంచేసియుండెను. అమృతలాల్ గుంపులోని బద్రి అనువాడు నాయకుణ్ణి అతని కుడిభుజమైన మోతీరాంను తుపాకితో కాల్చిచంపాడు. ప్రభుత్వానికి శవలను అప్పగించాడు. సర్వశాంత మయ్యేటప్పుడు కూడ పంచశీల ప్రకారమే నడవాలని పట్టుబట్టిన మన ప్రభుత్వానికి పెద్దచిక్కు ఏర్పడింది. "అమృతలాల్ పైన నేరాలు కోర్టులో రుజువైనప్పుడుగదా అతనికి శిక్ష విధించవలెను; అతడేమో చచ్చేవరకు పట్టుబడలేదు. అందువల్ల అతన్ని నిర్దోషిగానే భావించవలెను. అట్టి పక్షంలో అతన్ని హత్యచేసిన బద్రిపైన ఖూనీకేసుమోపి విచారణ సలుపవలెనుగదా!" అని కొందరు శాస్త్రజ్ఞులంతా ఆలోచనలో పడ్డారు. ఈ చిక్కును తృప్తికరంగా పరిష్కరించవలెనంటే 30 లక్షలమంది ఎదటి పార్టీవారిని 3 సంవత్సరాలలో ముగించావని చీనా పార్లమెంటులోనే ప్రకటించుకొన్న కమ్యూనిస్టుల ప్రధాని మావ్‌నుగాని కాలదోషంతో నిమిత్తంలేకుండా 18 సంవత్సరాలక్రితం లంచాలు తీసుకొన్నా సరే వెంటనే మంత్రులను ప్రాసిక్యూషన్‌కి తెమ్మని చండశాసనం గావించి ఒక్క రాత్రిమీద పాకిస్తాన్ ప్రభుత్వాన్ని చాకచక్యంతో జరుపుతున్న అయూబ్‌ఖాన్‌నుగాని మనం అడిగి సలహాను పొందవలసి యుంటుంది. ఈ లోగా బద్రీని ప్రభుత్వం వదిలివేసింది. అంతే కాదు, అతన్ని గుంపునాయకులు శాధిస్తారేమోనని కనురెప్పవలె కాపాడుతున్నారు కూడ!

### మాండూకోట

మధ్యప్రదేశంలో చూచి ఆనందించదగిన వారొక గొప్ప వస్తువు మాండూకోట. ఇక్కడికి భోజరాజుల ఉజ్జయిని ఇరవై మైళ్ల దూరమే. ఈ కోటను మొదట నిర్మించిన క్రీస్తు పదునొకటి శతాబ్దంలో కమారాజవంశస్థులు. పరమార్ వంశపు మాల్వారాజులు 500 సంవత్సరాలు ఈ కోటను స్వాధీనముందుంచుకొనిరి. మాండూను ఏలిన కడపటి హైందవరాజు రెండవ భోజుడు. గుజరాతు నవాబు బహదూర్‌షా మాండూను వశపరచుకొన్న తరువాత అతన్ని హుమాయూను చిత్తుగా ఓడించి మాండూను 1530లో జయించాడు. తరువాత అక్బరు, జహంగీర్, ఔరంగజేబులు వరుసగా మాండూను వేసవికాలపు నివాసంగా వాడుకొంటుండినారు. గయాసుద్దీన్ ఖిల్జీ మాండూను జయించి ఏలుచుండినప్పుడు అతని జనానాలో ఉండిన 15 వేలమంది ఖోజా బాలురకు కట్టిపెట్టిన గదుల శిథిలాలు యింకా కనపడుతున్నాయి.

భోజుడు ఉత్తరాన కైలాస్ (హిమాలయ

—కొరవ 12-వ పేజీలో

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,
51, (మంటపాలు) ఆచారివీధి - నెల్లూరు (స్థాపితం - 1950)
S. S. L. C., మెట్రిక్, B. A. (లెక్కలు)
P. U. C. (అన్నిపార్టులు - గ్రూపులు) కోర్సులకు
9 సం॥ల ట్యుటోరియల్ అనుభవముతో యింటి శిక్షణ యివ్వబడును. 1960 మార్చి పరీక్షలు వచ్చుచున్నవి. త్వరగా చేరండి - పోస్టల్ ట్యూషన్ కూడ యివ్వబడును.
డి. శ్రీనివాసరావు, డైరెక్టరు. డి. వెంకటావు, M.A. ప్రిన్సిపాల్.

**Wanted Tutor**

A whole time secondary grade trained teacher (preferably Woman to teach girls in Nellore. Resident of Nellore, prefered. Please Apply with particulars to

Box No. 116

**Zamin Ryot, Nellore.**


## మంత్రసాని కావలెను

* * *

నెల్లూరు తాలూకా ఈదూరు పంచాయతీబోర్డు క్రింద నడుపబడుచుండు రూరల్ ఆరోగ్య డిస్పెన్సరీలో 15-11-59 తేది నుండి పని చేయుటకు అర్హతగల మంత్రసాని కావలెను. దరఖాస్తులు 31-10-59 తేది లోగా యీ క్రింది చిరునామాకు పంపుకోవలెను.

— ప్రెసిడెంటు - పంచాయతీబోర్డు.
ఈదూరు - నెల్లూరు తా॥

## నెల్లూరు సబుజడ్జి కోర్టులో

O. S. No. 43 of 1959.

వాగల్లాని రామచంద్రా రెడ్డి —వాది.
మట్టెపూరు రామకృష్ణా రెడ్డి —ప్రతివాది.

ప్రాంసరినోటు బాకీకి గాను వాది, ప్రతివాది మీద దాఖలు చేసిన యీ దావా ప్రతివాదికి నోటీసుకుగా 28-10-59 తేదికి వాయిదా వేయబడియున్నది. ప్రతివాది ఆరోజు పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరు కాని యెడల దావా అతని పరోక్షంలో తీర్మానించబడును.

—మేంకూరు ఆదిశేషారెడ్డి—వాదిఅడ్వకేటు.

## గుంటూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. P. No. 74 of 1959.

(In the matter of the debt due to Yeruva Jogireddy - deceased)

ఏరువ యిస్నారెడ్డి —పిటీషనరు.

(1) ఏరువ కోటమ్మ (2) యీ, యిస్నారెమ్మ (3) తేకల యిస్నారమ్మ (4) గోపు సుందరి (5) ఏరువ అన్నమ్మ (6) ఏరువ వ్యాకులమేరి (7) యీ. రోశిలు - 5 to 7 మై॥ అ॥ గా॥ తల్లి ఏరువ కోటమ్మ —రెస్పాండెంట్లు.

యీ పెంబరు పిటీషనరు సక్సెషన్ సర్టిఫికెట్టు ఇప్పించ వలసినదిగా పిటీషన్ దాఖలు చేయించుకోగా రెస్పాండెంట్లుకు నోటీసు నిమిత్తం 29-10-59 తేదీకి వాయిదా వేసినారు. గనుక వాయిదారోజు పగలు 10 గం॥ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలయును.

— పాటిబండ హనుమంతరావు,
పిటీషనరు అడ్వకేటు.

# జమీన్‌రైతు


శ్రీ వికారి, ఆశ్వయుజ బహుళ సప్తమి
23-10-1959 - శుక్రవారం


## భూపరిమితి : ప్రణాళికా సంఘము

ఆంధ్ర భూ గరిష్ఠపరిమితి బిల్లులో పేర్కొనబడిన రూ 5400ల పరిమితిని ప్రణాళికాసంఘం అంగీకరించలేదు. పరిమితి రూ 3600 లకు మించగూడదని వారి ఆదేశం.

ప్రణాళికాసంఘం ఆకాశంలో విహరిస్తున్నది. దేశంలో జరాఘ్రిప్రాయాన్ని ఏ మాత్రం గమనించడంలేదు. భూసంస్కరణలకు సంబంధించి యీ మేనం మేనం లెక్కింపుతో, ఏ రైతూ పరిమితికి మించిన భూమిని వుంచుకోకుండా జాగ్రత్తపడ్డాడు. ఈనాడు పరిమితి రూ 5400 లు పెట్టినా, రూ 3600 లు పెట్టినా, మిక్కి రైతు ఒక్కరూ లేరు. కాంగ్రెసు, ప్రణాళికాసంఘాల యీ భూసంస్కరణల వ్యవహారంవల్ల కాంగ్రెసుకు అండగావున్న రైతులు దూరమైనారు; పంతానికి సెంటు మిగులు భూములు లేని పేదల సానుభూతి సంపాదించుగూడా లభ్యం కాలేదు. ఇదీ ఫలితం!

ఇతర ఏ రంగములోనూ ఆదాయంమీద పరిమితి లేదు. మిలియనుగా లక్షలు, కోట్లు గడించేవారికి హద్దులేదు; కష్టపడి జీవించే రైతుకుటుంబాలకు నిర్బంధాలు విధిస్తారు. కాంగ్రెసు యీ పాక్షిక విధానం దేశంలో తీరని వ్యతిరేకతను రేకెత్తించింది. అగ్రనాయకుల మెప్పుకు తలలూపేవారే గాని, ప్రజలకు తగినవిధంగా ఏ నాయకుడూ సమాధానం చెప్పలేకున్నారు. సీలింగువల్ల కలిగేనష్టం ఏమీ వుండబోదని చెప్పి రైతులను సంతృప్తి పరుస్తున్నారు కాంగ్రెసు నాయకులు.

ఈ పరిస్థితుల్లో రూ. 5400 లు గూడా వుండగూడదని వ్యతిరేకించి ఆత్మవంచన చేసుకోవద్దని ప్రణాళికా సంఘంవారిని కోరుతున్నాము. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు చెప్పినట్లు, రైతుకు, తన బిడ్డలకు విద్యాబుద్ధులు గరపుకొనుటకైనా, తగిన ఆదాయం లేకుండా చేయడం న్యాయం కాదు. కనీసం నెలకూ రూ. 500 లు ఆదాయమైనా లేనిదే రైతుకుటుంబం జరగదు. అందువల్ల యీ కనీస ఆదాయానికిగూడా వ్యతిరేకత చూపడం ధర్మంగాదు.

భూసంస్కరణలే అపహాస్యంగా పరిణమించిన యీ సమయంలో, పరిమితిపైన వివాదం జరగడం, హాస్యాస్పదంగా వుంటుంది. కావున ఆంధ్రప్రభుత్వ పరిమితిని యధాతథంగా అమలుపరచవలసిందిగా కోరుతున్నాము.

—

## సమితుల సంరంభం

21 తేది 6 సమితులకు సంబంధించి ఆరుమంది సభ్యులను కోఆప్టుచేసుకునే కార్యక్రమం జరిగింది. ఒక్క కావలిలోమాత్రం కోఆప్షన్ వాయిదా వేయబడింది. సమావేశ నోటీసులను సభ్యులకు పదిరోజులముందు అందచేయలేదని, కావున స్టే యివ్వవలసిందిగా, కావలి సభ్యుడు శ్రీ దిరిశాల వెంకటరమణారెడ్డిగారు కోరగా, కలెక్టరుగారు స్టే యిచ్చారు.

కోఆప్షన్ జరిగిన ఆరు సమితులలో కొండపి, ఇందుకూరుపేటలలోమాత్రం అన్ని స్థానాలు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వర్గీయులకు వచ్చినవి. ఉదయగిరిలో రెండుస్థానాలు, వెంకటాచలంలో ఒకటి, పొదలకూరులో మూడు స్థానాలు గూడా యీ వర్గీయులే పొందారు.

గూడూరులో ఆరుస్థానాలను, ఉదయగిరిలో నాలుగు స్థానాలను కాంగ్రెస్ వ్యతిరేకవర్గంవారు సంపాదించుకోగల్గారు.

వెంకటాచలంలో ఏ. సి. రెడ్డి వర్గం, వంగల్లు కోదండరామరెడ్డివర్గం మధ్యపోటీలు జరిగి, కోదండరామరెడ్డివర్గంవారు ఆయిదు స్థానాలను గెల్చుకున్నారు.

పొదలకూరులో డేగా రామరెడ్డి – ఎల్లసిరి వెంకురెడ్డిగారలు ఒకవర్గంగా పోటీచేసి మూడు స్థానాలను పొందారు.

21 తేది జరిగిన కోఆప్షన్ వివరాలను దిగువయిస్తున్నాము.

### ఇందుకూరుపేట

21 తేది సహకారసంఘాల డిప్యూటిరిజిస్ట్రారు శ్రీ పట్నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. 26 పంచాయితీ అధ్యక్షులకుగా, 22 మంది హాజరైనారు. తక్కిన నాలుగులో జగదేవిపేటకు ఎన్నిక జరుగలేదు; లేబూరు అధ్యక్షుడు ఆ గ్రామ రైటింగుకు సంబంధించి అరెస్టువారంటు వుండి పరారీలోవున్నాడు; నరసాపురం, పున్నూరు అధ్యక్షుల జాడ తెలియలేదు.

కోఆప్టు చేసుకోవలసిన ఆరుస్థానాలలో నాలుగింటికి మాత్రం పోటీ జరిగింది. ప్రప్రథమంగా సంఘసేవిక స్థానానికి శ్రీమతి ఆనం విలాసిని (శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి గారి సతీమణి—అంటే శ్రీ దువ్వూరు బలరామిరెడ్డి గారి కుమార్తెన్నమాట) గారు పోటీలో ఎన్నికైనారు. ఈమెకు 14 ఓట్లు, యీమె ప్రత్యర్థికి 8 ఓట్లు వచ్చినవి. తర్వాత మహిళాస్థానానికి శ్రీమతి గురిజాల సరస్వతమ్మ (ఇందుకూరుపేట శ్రీ గురిజాల వెంకయ్యచౌదరిగారి ధర్మపత్ని, ఇంటర్ వరకు చదువుకున్న విద్యావంతురాలు); రెండు హరిజనస్థానాలకు తుగురు నారాయణస్వామి (నెల్లూరు బిట్ II), ఈదూరు సుబ్బయ్య (మైపాడు) గారలు; సంఘసేవకుడుగా శ్రీ తిక్క వరపు బలరామరెడ్డి (మైపాడు); సహకార సంఘాల ప్రతినిధిగా శ్రీ చేవూరు కృష్ణారెడ్డి (గంగపట్నం) గారలు ఎన్నుకోబడ్డారు. ఇందులో చివరి యిద్దరికి పోటీలేదు. శ్రీ చేవూరు కృష్ణారెడ్డిగారి

చివరి నిమిషపుహాజర్పు ఏ. సి. వర్గం బలాన్ని కాపాడినదంటారు పరిశీలకులు.

### వెంకటాచలం

ఏ. సి. సుబ్బారెడ్డి - వంగల్లు కోదండరామరెడ్డి వర్గాలు యిక్కడ బహిరంగంగా ఢీకొన్నవి. మూడు సంవత్సరాలనుండి లేని యీ మురాలు, సమితుల పుణ్యమాఅంటూ తిరుగా తలెత్తినవి.

ఆరు స్థానాలకు పోటీలు జరిగినవి. ఒక సంఘసేవకుని స్థానంతప్ప తక్కిన అన్నిటిలో కోదండరామరెడ్డిగారి వర్గీయులే గెల్చారు. మహిళాస్థానానికి మిస్ కాంత్రెస్ (నెల్లూరుపల్లి) కు 22 ఓట్లు రాగా, ఆవరిత అభ్యర్థికి 16 వచ్చినవి, 4 ఓట్లు చెడిపోయినవి; హరిజన రెండుస్థానాలకు నూజిల పెంచలయ్య (ఎల్లగొండూరు), గోను రమణయ్య (ఇసుకపాలెం) గారలు 27-15, 25-17 ఓట్లతో గెలుపొందారు; సంఘసేవికగా శ్రీమతి ఎల్లసిరి లక్ష్మీదేవమ్మ, సహకార ప్రతినిధిగా శ్రీ ఎన్. సుందరరామరెడ్డి (నిడిగుంటపాలెం) గారలు 22-21 ఓట్లతో - అంటే ఒక్కఓటు తేడాతో ఎన్నుకోబడ్డారు. సంఘసేవకుడుగా శ్రీ కె. వేణుగోపాలరెడ్డి (సర్వేపల్లి) గారు ఒక్కఓటు మెజారిటీతో యెన్నికైనారు.

### గూడూరు

ఈ సమితి స్వతంత్రపార్టీకి చేజిక్కిందని చెప్పవచ్చు. శ్రీ బేరూరెడ్డి శ్రీనివాసులురెడ్డి-పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి వర్గం అత్యధిక మెజారిటీతో ఆరు స్థానాలను పొందింది.

మహిళా స్థానానికి ముగ్గురు పోటీచేశారు. శ్రీమతి పెళ్లేటి వరలక్ష్మమ్మ (ఏరూరు) కు 30, అల్లి సుందరమ్మకు 11, అల్లి పుల్లమ్మకు 1 ఓటువచ్చి వరలక్ష్మమ్మగారు నెగ్గారు.

హరిజనుల రెండు స్థానాలకు– శ్రీ దామరపు సుబ్బరామయ్య (కిద్దవరం)కు 32, పెల్లిపూడి పెదవెంకటయ్య (మోమిడి)కి 31 ఓట్లు రాగా; వీరితో పోటీచేసిన పాలిచర్ల పరదేశికి 12, దండోలు కోటయ్యకు 10 వచ్చి మొదటిద్దరు ఎన్నికైనారు.

సంఘసేవిక స్థానానికి శ్రీమతి రామిరెడ్డి కైవమ్మ (వల్లిచేడు)కు 31, శ్రీమతి చేముల కనకమ్మకు 11 ఓట్లువచ్చి, కైవమ్మ ఎన్నికైనారు.

సంఘసేవకుని స్థానానికి శ్రీ పెమజోలు సుబ్బరామరెడ్డి (వల్లిచేడు) కి 33, కోదూరు నాగరాజుకు 9 ఓట్లువచ్చి, సుబ్బరామరెడ్డి గారు విజయం పొందారు.

సహకార ప్రతినిధి స్థానానికి శ్రీ మల్లి బలరామరెడ్డి (తిప్పవరప్పాడు) కి 30, శ్రీ తిరపు సిద్దయ్యకు 12 ఓట్లువచ్చి, బలరామరెడ్డిగారు గెలిచారు.

ఈ సమితిలోని 42 మంది పంచాయతీ అధ్యక్షులు హాజరైనారు.

### పొదలకూరు

ఇచ్చట గాటి ప్రయత్నం సఫలంకాలేదు. ఏ. సి. రెడ్డి సహాయ సానుభూతులు జోరుఅధ్యక్షుడు రమణారెడ్డిగారికి లభించినవి. డేగా రామరెడ్డి – ఎల్లసిరి వెంకురెడ్డి వర్గాలు ఒకటై పోటీచేసినవి. మూడు స్థానాలు వచ్చినవి. రెండు మహిళాస్థానాలు, సహకార ప్రతినిధిసీటు డేగా రామిరెడ్డిగారి వర్గానికి వచ్చినవి; ఇద్దరు హరిజనులు, సంఘసేవకుని స్థానం రమణారెడ్డి వర్గానికి వచ్చినవి.

—కొంప 7-వ పేజీలో


## కాఫీగింజల * * * * * *

## * * * * * * ధర తగ్గించాము

15-10-59 తేదినుండి పౌను 1-కి రూ. 0-4-0 లు చొప్పున ధర తగ్గించి యీ క్రింది రేట్ల ప్రకారం యిచ్చుచున్నాము.

ప్లాంటేషన్ పౌను రూ. 3-4-0 లు
స్పెషల్ ,, 3-8-0

## నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

టెలిఫోన్ : 280.

# నెల్లూరు నలుమూలల్లో

విమర్శకుడు

## నాయకులు తిరుగా చీలారు!

పంచాయతీ అధ్యక్షుల సంఘూర్యత, ఎన్నికలో ఒకరికొకరు సహకరిస్తున్న అభిప్రాయాలు పూర్తిగా తొలగి, శ్రీయుతులు ఏ.సి. సుబ్బారెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డిగార్లు సమైక్యమైనారనుకున్నాము. ఏవిషయంలో కూడా ఒకరికొకరు పోటీపడకుండా, జిల్లా కాంగ్రెస్ అంటే ఒకటిగానే వ్యవహారించడం జరుగుతుండినది. నాయకుల యీ ఐక్యతవల్ల కాంగ్రెస్ వాదులలో చీలికలు రాకుండడమే గాక, జిల్లాలో పరిపాలనకు సంబంధించి కూడా విభిన్న శక్తులు లేకుండా, సాఫీగా జరిగి పోతుండినది. ఈ పరిస్థితి అటు నాయకులకు, యిటు కాంగ్రెస్‌కు, మండలీయులకు కూడా గౌరవంగా వుండినది.

కాని పంచాయతీ ఎన్నికలు వీరి యీ ఐక్యతను చెదగొట్టినవి. ఇనుకపాలెంలో ప్రారంభమైన యీ విభేదాలు, అతివేగంగా పెరిగిపోయి, వెంకటాచలంలో ప్రత్యక్షంగా తెలుసుకునేటంత దారితీసి, జిల్లా అంతటా ఎగ[illegible]క్షేపణం కనుపిస్తున్నది. ఇది అవాంఛనీయము, అప్రతిష్ఠాకరము.

పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ నాయకుల, ముఖ్యంగా శ్రీ సుబ్బారెడ్డి వర్గీయుల ప్రవేశం మరీ ఎక్కువగా జరిగింది. ప్రతి గ్రామంలో వీరు ప్రత్యక్షంగా ఒకవర్గంవైపు చేరి, అనవసర అలజడికి కారకులైనారు. కడకు ఏనాడైనా కాంగ్రెస్‌తో సహకరించే అవకాశముండే కమ్యూనిస్టేతరులనుకూడా వీరు పూర్తిగా చెంగదోలుతున్నారు. వీరి యీ ప్రవేశంవల్ల ప్రతిగ్రామంలో కాంగ్రెసుకు, సుబ్బారెడ్డిగారికి సగంమంది శత్రువులుగా తయారైనారంటే సత్యదూరం గాదు. వీరు యిట్లా గ్రామపార్టీలలో తల దూర్చకుండా, అధ్యక్ష ఎన్నికల అనంతరం, వారి సహకారానికి ప్రయత్నించివుంటే వీరికి యీనాటి బలంకంటే రెండింతలు చేకూరి వుండేదని మా అభిప్రాయం. ఈనాడు జిల్లాలో శ్రీ సుబ్బారెడ్డిగారి నాయకత్వం అయస్కాంతప్రభావం కలది. ఏ అధ్యక్షుణ్ణి పిలిచి అడిగినా కాదనేవాడుండడు. అటువంటి మహదవకాశాన్ని వదలిపెట్టి, వ్యతిరేకతను కొనితెచ్చుకోవడం, జిల్లాలో అలజడికి కారకులు గావడం జిల్లా దురదృష్టం. సుబ్బారెడ్డిగారు యిలాంటి ముఖ్య విషయాల్లో దూరంగావుండి, ఆ బాధ్యతలు అనుచరుల కప్పగిస్తారు. దానివల్లనే ముప్పు సంభవిస్తున్నది.

కోదండరామరెడ్డిగారు తన నియోజక వర్గంలో ప్రవేశించారనే దానిపై సుబ్బారెడ్డితో విభేదించడంకంటే, జిల్లా అంతటి విషయంలో సుబ్బారెడ్డిగారితో సంప్రదించి కాంగ్రెస్ కర్తలలో చీలిక లేకుండా చేసివుంటే వుదాత్తంగా వుండేది. ఇప్పుడు తనకు వ్యతిరేకత జరిగినప్పుడుమాత్రం ఆందోళన చెందడం, తక్కిన విషయాల్లో సహించి మిన్నకుండడం, కేవలం వ్యక్తిగత విషయం క్రిందకు వస్తుంది. కాని ఇందుకూరుపేటలో కోదండరామరెడ్డిగారి ప్రమేయం లేనపుడు, వెంకటాచలంలో ఏ. సి. వర్గం ప్రవేశం లేకుండడం సామాన్య న్యాయంగదా!

పంచాయతీ ఎన్నికలు పూర్తి కావస్తున్నవి. సమితుల సంరంభాధ్యాయంకూడా సగం దాటుతున్నది. కాంగ్రెస్ వ్యతిరేకులకృషి ఎక్కువగా వున్నది. జరిగినంతవరకు సమితుల ఫలితాలుకూడా ప్రోత్సాహకరంగా లేవు. జిల్లా పరిషత్తు అధ్యక్షతకు, ఆధారంవున్నదో లేదోగాని, అప్పుడే ఒక పెద్దపేరు వినబడుతున్నది. ఈ పరిస్థితుల్లో యీ యిరువురు నాయకులు చీలడం, ఒకరికి వ్యతిరేకంగా ఒకరు పరోక్షంగా యితరులను పురికొల్పు కోవడం, కమ్యూనిస్టులవంటి వారికి అవకాశ మివ్వడం—తమ బలాన్ని కోల్పోవడమే గాక, కాంగ్రెస్ ప్రతిష్ఠను నాశనంచేయడంగా వుంటుందనేది వీరు గమనించవలెను. ఇప్పటికే దాదాపు సగం జిల్లాను కాంగ్రెసేతరుల చేతిలో పెట్టారు. మిగతా సగాన్నికూడా సగం ఎందుకుచేస్తారు? దయచేసి క్రొత్తగా తలెత్తిన స్పర్థలను విస్మరించి, ఇద్దరు కలుసుకొని, అన్నివిషయాలు సంప్రదించుకొని సర్దు బాటుచేసుకొని, తమ అనైక్యతవల్ల యితరులకు దబ్బీయాలకే వర్గాలకు అవకాశ మివ్వకుండ చూడగలరని శ్రీ సుబ్బారెడ్డి, కోదండరామ రెడ్డిగార్లను కోరుతున్నాము.

## అడిషనల్ సబ్ మేజిస్ట్రేటు హఠాన్మరణం

నెల్లూరు అడిషనల్ సబ్ మేజిస్ట్రేటు శ్రీ పి. రాచన్నగౌడ్, కొద్దిగా జబ్బుచేసి, పెద్దాస్పత్రిలో చికిత్సపొందుతూ, 21 తేది సాయంకాలం రక్తం వాంతిచేసుకొని హఠాత్తుగా మరణించారు. వారు 20, 21 తేదులు మాత్రం సెలవుపెట్టి వుండినారట. నెల్లూరు జిల్లాజడ్జి వగైరా న్యాయశాఖాధికార్లంతా పెద్దాస్పత్రికిపోయి, ఆనాటిరాత్రి రాచన్న గౌడ్ శవాన్ని అనంతపురంజిల్లాలోని వారి స్వగ్రామమైన గుడ్లపాలెం పంపించారట.

రాచన్నగౌడ్ వయస్సు 36 సంవత్సరాలు. భార్య కుమారుడు కుమార్తెవున్నారు.

## సమితుల సంరంభం

(6-వ పేజీతరువ)

### ఉదయగిరి

ఏ. సి. సుబ్బారెడ్డివర్గం — వింజమూరు అధ్యక్షుడు చలమారెడ్డివర్గం (అంటే ధనంకుల నరసింహం ప్రభృతులంతా యీ వర్గీయులే) మధ్య పోటీ జరిగింది. నాలుగు స్థానాలు చలమారెడ్డి వర్గానికి, రెండు స్థానాలు ఏ. సి. వర్గానికి వచ్చినవి. ఈ రెండు స్థానాలకు ఎన్నికైనవారు శ్రీయుతులు గణపం కృష్ణారెడ్డి, కల్లకొండ ఓబయ్య గార్లు. మహిళా స్థానానికి పోటీచేసిన శాసనసభ్యుడు శ్రీ కాశం వెంకటరెడ్డి సతీమణి ప్రత్యర్థితో సమాన ఓట్లుపొంది లాటరీలో ఓడిపోయిందట.

### తోటపల్లిగూడూరు

23 తేది ఏకగ్రీవంగా జరిగింది. శ్రీమతి కె. జయలక్ష్మి బి. ఏ., బి. ఇడి., గొంగళ్ళ పద్మావతమ్మ, తేమారెడ్డి రామరాఘవరెడ్డి, బొడ్డు శేషయ్య, మంచల రామలింగయ్య, చింతంరెడ్డి వెంకురెడ్డి గార్లు ఎన్నికైనారు.

### చేజర్ల

23 తేది పోటీవుండినది ఆనామంది శ్రీ సంజీవరెడ్డి వర్గంవారే ఎన్నికైనారు. సంజీవరెడ్డి వర్గం అభ్యర్థులకు 32, టి. సి. కొండయ్య వర్గంవారికి 7 ఓట్లు వచ్చినవి. ఎన్నికైన సభ్యులు:- సొట్టిపంటం తేలుగోపాలరెడ్డి, సిద్దన వెంకటసుబ్బారెడ్డి, బోయిళ్ళ నరసమ్మ, పత్యాల చెన్నయ్య, కాల్వ పిచ్చయ్య, ఎద్దుల తిరపమ్మ.

# ఘూలి సుబ్బరామయ్యకు మరొక కేసులో మూడేళ్ల శిక్ష

పూర్వం "ప్రజాసేవ" పత్రికా సంపాదకులుగా వుండిన ఘూలి సుబ్బరామయ్య, ఉత్తరప్రదేశ్ పట్టణంలోని చెప్పాక్ ఇండియా అగ్గిపెట్టెల కంపెనీ క్లెర్కు శ్రీ హైకేవణ భాటియాకు, విధవరాలైన తన చెల్లెలు వసంతకుమారి అనే హుళక్కి వధువు నిచ్చి వివాహం చేస్తానని ఉత్తరాలువ్రాసి శ్రీ భాటియానుండి రు. 3095 లు పొంది, మోసగించిన కేసును, నెల్లూరు అసిస్టెంట్ సెషన్సుజడ్జి శ్రీ కె. చంద్రపాల్ గారు విచారించి, యీ నెల 21 తేది తీర్పు చెప్తూ, ముద్దాయి శ్రీ ఘూలి సుబ్బరామయ్యగారికి మూడున్నర సంవత్సరాలు కఠినశిక్ష విధించారు.

29-12-49 తేది ఢిల్లీలోని 'హిందుస్తాన్ టైమ్స్' పత్రికలో, ఈ ఘూలి సుబ్బరామయ్య అందగత్తె, విద్యావంతురాలు, సంతానరహిత అయిన 25 సంవత్సరాల వయస్సుగల బ్రాహ్మణ వితంతువుకు తగిన వరుడు కావాలని ప్రకటనచేయగా యీ భాటియా దరఖాస్తు పెట్టాడట.

ఈ భాటియా యిద్దరు భార్యలు గతించిన 31 సంవత్సరాల (దరఖాస్తు పెట్టిననాటికి) యువకుడు. ఇద్దరు బిడ్డలున్నారు. బరెల్లీ (ఉత్తరప్రదేశ్) పట్టణంలోని ఒక అగ్గిపెట్టెల కంపెనీలో రూ. 150 ల వుద్యోగంలో వున్నాడట.

దరఖాస్తు పెట్టుకున్న భాటియాకు ఘూలి సుబ్బరామయ్య యీ హుళక్కి వధువును గూర్చి వ్రాస్తూ, ఆమె తన చెల్లెలని, ఆమె వయస్సు 25 సంవత్సరాలని, ఆరునెలల క్రితమే భర్తను కోల్పోయిందని, ఆమెకు భర్తద్వారా పదివేలు ఆస్తి లభ్యమైందని, ఆమె అత్తగారింటనే వుంటున్నదని, ఆమెకు తానుదప్ప యింకెవ్వరూ దిక్కులేదని వ్రాశాడట. ఆమె పెద్దకండ్లు, గోధుమవన్నెచాయ, నిడుపాటి కేశములు, 5½ అడుగుల పొడవు గల అపురూప సౌందర్యవతి అని, భాటియా తనఫోటోనుపంపితే తాను తనచెల్లెలి ఫోటోను కూడా పంపగలనని వ్రాశాడట.

పెండ్లికి తొందరపడిన భాటియాకు, సుబ్బరామయ్య 1950లో వ్రాసిన వుత్తరాలలో తనచెల్లెలుకు యితరమనువులు ఎన్నో వున్నవని, అంత తొందరగావుంటే కోర్టుకు వచ్చి పెండ్లాడవచ్చునని చెప్పుచూపాడట. నిశ్చితార్థం పేరుతో రూ. 250 లు పంపమని వ్రాయగా మించిపోతుందేమోనని, భాటియా పంపాడట. ఈ విధంగా శ్రీ సుబ్బరామయ్య తన పేరుతో, తన హుళక్కి చెల్లెలు వసంతకుమారి పేరుతో ప్రేమలేఖలు పంపులాడి వ్రాసి, ఆతనిని ఆరుసంవత్సరాల కాలం నమ్మించి, కవ్వించి, దానికని దీనికని మొత్తం రూ. 3095 లు భాటియానుండి గుంజినాడట. పాపం! యీ భాటియా కలకత్తాలో వున్నప్పుడు, తన ప్రక్కయింటి దాక్షిణాత్య యిల్లాలు మర్యాదకు, సంస్కృతికి ముగ్ధుడై తన ద్వితీయ కళత్ర వియోగానంతరం, ఒక దాక్షిణాత్యురాలినే వివాహం చేసుకోవాలనే కుతూహలంకొద్దీ, ఘూలి సుబ్బరామయ్య వలలో పడినట్లుంది.

ఒకదశలో సుబ్బరామయ్య తన స్వంత కుమార్తెనే యిచ్చి వివాహం చేస్తానని ఒక నవయువతి ఫోటోను భాటియాకు పంపాడట. మరొకసారి బి. ఏ. సీనియర్ చదువుతున్న తన చెల్లెలును కళ్యాణం చేస్తానని మరొక అందాలరాణిబొమ్మను పంపాడట. ఇంకొక సారి 30 సంవత్సరాల వయస్సు 20 వేల ఆస్తి గల తన చెల్లెలి స్నేహితురాలునిచ్చి పెండ్లి చేస్తానని చెరొక అందగత్తె చిత్రపటమును పంపాడట.

హుళక్కి వధువు వసంతకుమారి పేరుతో ఘూలి సుబ్బరామయ్య ముద్దులు కురిపించి వ్రాస్తుండిన ప్రేమలేఖల వుత్తరాలకు మురిసి పోతూ, వసంతకుమారిని నేడో రేపో పెండ్లాడబోతున్నట్లు భ్రమిస్తూ, ఆ కలలో ఆశలు గదపిన భాటియా; సుబ్బరామయ్య పంపిన నాల్గవ చిత్రపటంతో; ఆతని మోసాన్ని తెలుసుకున్నాడు. సుబ్బరామయ్య పంపిన చిత్రం వంటిదే ఇలస్ట్రేటెడ్ వీక్లీ (Illustrated Weekly) లో వుండడంచూచి స్వాప్నిక జగత్తులో విహరిస్తుండిన భాటియా కండ్లుతెరిచి, ఘూలిసుబ్బరామయ్య హుళక్కి వధువు పేరుతో తనను మోసగించాడని నెల్లూరు పోలీసు సూపరింటెండెంటుకు ఫిర్యాదుచేశాడు. పోలీస్ విచారించి కేసు పెట్టింది. శ్రీ భాటియావచ్చి కోర్టులో సాక్ష్యమిచ్చారు.

సెషన్సుకోర్టు విచారణలో సుబ్బరామయ్య తనకు చెల్లెలుగాని, కుమార్తెగాని లేదని, యిద్దరు మగబిడ్డలు మాత్రం వున్నారని చెప్పాడు. భాటియాతో తనకు సంబంధం లేదని, ఆతనికి తాను వుత్తరాలు వ్రాయలేదని, మనియార్డరు తిరుగు రసీదులలోని సంతకాలు తనవి కావని సుబ్బరామయ్యగారు నిరాకరించారు.

కాని అవన్నీ చేతివ్రాత ప్రవీణునిచే ఆతని వ్రాత, సంతకాలు సుబ్బరామయ్యవేనని రుజువుచేయబడింది. ఈ సందర్భంలో సి. ఐ. డి. శాఖ శాస్త్రీయవిభాగం డైరక్టరు కూడా కోర్టులో సాక్ష్యమిచ్చారు.

అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ చంద్రపాల్ యీ కేసును విచారించి, తన హుళక్కి చెల్లెలి నిచ్చి పెండ్లిచేస్తానని సుబ్బరామయ్య భాటియాను మోసగించాడని, ఫోర్జరీ చేశాడని భావిస్తూ, ఇ. పి. కో. 420 సెక్షను క్రింద మూడేళ్ళు, 471 సెక్షను క్రింద ఆరుమాసాలు ఘూలి సుబ్బరామయ్యకు శిక్షవిధిస్తూ, రెండూ ఏకకాలమందే అనుభవించాలని 21 తేది తీర్పు చెప్పారు.

ఈ ఘూలి సుబ్బరామయ్య యిదివరలో వసంతలతనే మరొక హుళక్కి వధువు పేరుతో బరోడా ప్రొఫెసర్ నిర్మలాశంకర్ భావసారను మోసగించి, ఏడు వేలుసంపాదించిన కేసులో రెండేళ్ళు కఠినశిక్ష విధింపబడ్డాడు. ఈ కేసులో సుప్రీంకోర్టు అప్పీలుకు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారు అనుమతించునట్లు సిఫారసు చేయించే ప్రయత్నంలో కోర్టు ధిక్కారణ నేరం ఆరోపింపబడి మరొక నెల శిక్ష విధింపబడింది. ఈ శిక్షల కాలం పూర్తికాకముందే, ఇప్పుడు మూడేళ్ల శిక్షపడింది. —యా. వి.

## అమెరికా మిత్రసంఘం

భారత — అమెరికా మిత్రసంఘ ప్రారంభోత్సవం 26 తేది సా. 6 గంటలకు నెల్లూరు పురమందిరంలో, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి అధ్యక్షతన, అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన డాక్టర్ ఆర్థర్ సంగ్ గారిచే గావించబడుతుంది. 40 నిముషాలసేపు చిత్రంలో అమెరికా సందర్శనం కూడా వుంటుంది. అందరూ రావలసిందిగా కార్యదర్శి శ్రీ పత్రి సుబ్బారావు గారు ఆహ్వానిస్తున్నారు.

## మరొక పంచాయతీ అధికారి సస్పెన్షన్

నెల్లూరుతాలూకా పోతురాజుపల్లె శ్రీ రంగయ్యగారి ఎన్నిక సందర్భంలో అక్రమం చేశారనే ఆరోపణను, స్థానిక సంస్థల ప్రాంతీయాధికారి శ్రీ సి. అప్పిరెడ్డిగారు విచారణ చేసి, ఆ ఎన్నికాధికారి శ్రీ కృష్ణసింగును సస్పెండు చేసినట్లు తెలుస్తున్నది.

అప్పిరెడ్డిగారి చొరవకు, నిష్పాక్షికతకు మా ధన్యవాదములు.





## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 108 of 1959.

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ —వాది.

బి. యాశ్వరరావ్ లాలా —ప్రతివాది.

యింటిపన్ను బాకీకిగా చేసిన యీ దావా ప్రతివాదికి నోటీసుగా 14-11-59 తేదికి వాయిదా వేయబడియున్నది. ప్రతివాది ఆ రోజు పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరు కానియెడల దావా ఆతని పరోక్షములో తీర్మానించబడును.

—మేనకూరు ఆదిశేషారెడ్డి—వాదిఅడ్వకేటు.

## కనిగిరి డి॥ ము॥ కోర్టులో

O. S. 124 of 59. I. A. 763 of 59.

(1) చింతగుంపల నర్సయ్య వరఫ్ తిరుపతయ్య (మైనరు అయినందున) నెక్స్టుఫ్రెండు తల్లి శేషమ్మ (2) చింతగుంపల శేషమ్మ—వాదులు.

(1) నోగూరు వెంకట్రమణయ్య (2) పూండ్ల వెంకయ్య (3) పూండ్ల నారాయణమ్మ

—ప్రతివాదులు.

యీ నెంబరు 2-వ ప్రతివాది 9-1-47 తేదిన 1-వ ప్రతివాది పేరటికి వ్రాయించి యిచ్చిన సెటిల్ మెంటు దస్తావేజు రద్దుచేయు కొనుటకును ద్వారా యీ కోర్టు ఫయిలు E. A. 425 of 1957. O. S. 191 of 1945 నెంబరున 5-4-58 తేదిన కోర్టువారు ప్యాస్ చేసిన ఉత్తర్వును రద్దుచేయించు కొనుటకు గాను తెచ్చుకొనుచున్న 2-వ ప్రతివాది యగు పూండ్ల వెంకయ్యయొక్క యితర క్రెడిటర్ల లాభమునకుగానున్నూ రిప్రెజంటేటివుగా వాదులు యీ నెంబరున దావా దాఖలు చేసియున్నారు. ఆక్షేపణయుంటే వ్యవహరించదలచినవారు యీ కోర్టువారియెదుట 2-11-59 తేదిన పగలు 10 గం॥కు హాజరై వారి ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—పవని రామకృష్ణయ్య - వాదులవకీలు.

# చిత్రజగత్

'వద్దం' సమీక్ష

## క్రొత్త కొంతవున్నా ఎక్కువభాగం నకలే!

## బాలనాగమ్మ

నిర్మాతలు: ఎస్. ఎమ్. రాజు, డి. యమ్. రాజు, పి. వి. రాజు; దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య; కథ (?)మాటలు, పాటలు; సముద్రాల జూనియర్; ఛాయాగ్రహణం: సి. నాగేశ్వరరావు; సంగీతం: టి. వి. రాజు; కళ: వాలి; నృత్యం: వెంపటి

వేడి పెరుగన్నం తిన్నతర్వాత, ఆరుబయట వెన్నెల్లో ఏ అమ్మమ్మ ఒళ్లోనో పడుకొని, చంద్రుడిలో కుందేలు మబ్బులతో ఆడుకొంటుంటే, గాలికి కాకిపిల్లలు లేచి వాళ్ల అమ్మను పంచిపెట్టదుగుతుంటే 'అబ్బో' అని ఒకసారి, 'అబ్బో' అని ఓసారి అంటూ న్నట్టు మనకు గుర్తున్న కథల్లో బాలనాగమ్మది ఒకటి. వినేవాళ్ళనీ, చెప్పేవాళ్ళనీకూడా ఈ లోకంనుంచి ఇంకేదో లోకాలకి తీసికెళ్లే విషయాలు బాలనాగమ్మలో బోలెడున్నాయి. ముఖ్యంగా అది రాజులకథ. మనకందరికీ తెలిసినట్లు, అనగా అనగా ఓ ఊళ్ళో ఒక రాజు అంటే చాలు. చిన్నపిల్లలు, వాళ్ళెంత పెద్దవాళ్లయినా సరే, అన్నివిషయాలు మర్చిపోయి, 'ఊఁ తరువాత' అంటారు. దీనికితోడు అందులో పాపం, పిల్లలులేక బాధపడే ఒక అమ్మ వున్నది. ఇది ఇప్పటి పెద్దవాళ్ళకి (అందులోనూ పెలకిరూ. ఎనభైరెండు మాత్రమే, అదయినా వి. య్యే ప్యాసయితేనే, సంపాద్యంగల వారికి) అంతగా జాలి కలిగించకపోయినా, 'మా యింటికి ఏ వాళ్టప్పుడు ఎవరు వచ్చినా ఊరికినే వెళ్లిపోయిన రోజులేదు' అని జ్ఞాపకం తెచ్చుకోగల ఆడవాళ్ళని చాలా బాధపెట్టే విషయం. ఇదీ చాలకపోతే, సవతిపిల్లలను సవతితల్లిపెట్టే కష్టాలున్నాయి. అదిచూసి, పైటచెంగుతో కళ్ళంటి నీళ్లు తుడుచుకునే తల్లులున్నది. ఇవి చాలకపోతే, చిన్నవాడయినా, ఆశ్చర్యం కలిగించే పనులను అవలీలగా చేసేసే రాజకుమారుడు ఉన్నాడు. అడవిలో కలుసుకొని సినిమాటలాడుకొని, ప్రేమించుకొన్న రాజకుమారులు, కుమార్తెలూ ఉన్నారు. ఎంత ముసలివాళ్ళనయినా పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వించే ఇద్దరి భార్యల భర్త ఒకడున్నాడు. ఇవీ చాలవనుకుంటే అన్నిటికన్నా మించిన మాయలమరాఠీ ఉండనే ఉన్నాడు.

నిజానికి ఏటిట్లో ఏ ఒకటున్నా చాలు— విడుదలయిన పదివారాల తర్వాతకూడా రెండుగంటలముందునుంచీ జనం వచ్చి కాచుక్కూర్చొనేలా చేయడానికి. ఇవన్నీకూడా ఒకే చిత్రంలోవుంటే, వున్నట్టు మనకి చిన్నప్పట్నుంచీ తెలిసివుంటే ఇక చెప్పనే అక్కర్లేదు.

చిన్నప్పుడు బాలనాగమ్మ కథ ఎవరో చెబుతుండగా విన్నప్పుడూ, తరవాత జెమినీ వాళ్లు చూపించినప్పుడూ బాలనాగమ్మమీద అమితమయిన జాలి, మాయలమరాఠీ అంటే చాలాభయం, అంతకుమించినకోపం వచ్చినట్లుగుర్తు. డా॥ గోవిందరాజుల సుబ్బారావు మాయలమరాఠీ వేషం వేసుకొని తెరమీదికి వచ్చినప్పుడు అక్కడక్కడ కెవ్వుమనే కేకలుకూడా వినిపించినట్లు గుర్తు.

కాని ఈ మధ్య శ్రీ వెంకటరమణాఫిలింస్ వారు తయారుచేసి వదలిపెట్టిన బాలనాగమ్మను చూస్తేమాత్రం వెన్నపూసలాంటి మన మన్సులుకూడ కరగవు. నిజానికి చిన్నప్పుడు బాలనాగమ్మ మిగిలిన తన అక్కలకంటే ఇక మాయలమరాఠీ చెరలోకూడా ఆమె పెద్ద భరింపరాని కష్టాలుపడవలసిన అవసరంకూడా ఏదీ కలగలేదు. ఆపద్ద కష్టాలుకూడా మిగతా సినిమా పత్రికలు ప్రొద్దున లేచిననప్పట్నుంచీ పడేవాటికంటే ఎంతో తక్కువ. ఇక మాయలమరాఠీని చూస్తుంటే చిన్నపిల్లలికి కళ్ళుమూసుకొని, చీట్లపేకలోంచి అడిగిన ముక్కతీసి చూపించే మేనమామలు గుర్తుకు వస్తారు. మాయలమరాఠీ సాహసానికి చాలా తగినవాడుగా కనిపిస్తాడు. పెద్దవాళ్లకుకూడా సౌందర్యోపాసన, ఆనందంఇచ్చే ఆనందం అనుభవించాలన్న అభిమతం జీవితపరమావధిగాగల మాయలమరాఠీ అభిప్రాయాల్లోగాని, ఆచారాల్లోగాని, అలవాట్లలోగాని క్రియాదంగాని, వికరీతంగాని, ఏదీ కనుపించదు. అప్పుడప్పుడుమాత్రం మింగగలిగిన దానికంటే పెద్దముక్కను కొరికాడే అన్న విచారం, తరువాత తప్పును బట్టుకోకుండాకూడా, జరిగినవాటిని పరికిస్తుంటే ఎంతో గౌరవంకూడా కలుగుతాయి. అందులోనూ అతను ఎటువంటివాడో చెప్పేందుకు వేదాంతం రాఘవయ్యగారు ఏర్పాటుచేసిన పన్నివేశాలు చూస్తూ, సముద్రాల జూనియర్ రాసిన సంభాషణలువింటూ తేలికగా, సులువుగా, అయినా అతి సహజంగా, ఒక్క చిన్న వివరాన్నయినా మరువకుండా, నిగ్రహం శ్రద్ధానంగా, ఆ పాత్ర తత్వాన్ని శ్రీ రంగారావు తీర్చిదిద్దడం చూస్తుంటే, పాత్రికానిద్ధంగా రూపొందించినవారిని అభినందించకుండా ఉండలేము.

మాయలమరాఠీ పాత్రసృష్టిని, ఆ రాజాగారుకూర్చిన తేమన్గ సంగీతాన్ని మనకువారు ఏర్పాటుచేసుకొన్న జంత్రవాద్యకళానాన్ని మినహాయిస్తే ఈ క్రొత్త చిత్రంలో మెచ్చుకోదగినవి ఇంకేవీ లేవు. మిగిలిన అనేక ఇతర విషయాలలో శ్రీ వెంకటరమణావారి బాలనాగమ్మకీ, జెమినీవారి బాలనాగమ్మకీ తేడాలకన్నా పోలికలే ఎక్కువ.

వేదాంతం రాఘవయ్యగారి దర్శకత్వంలో కథ చాలాసేపు కోర్టుకిరుపైపుల జయజయ ధ్వానాలు చేస్తున్నజనం మధ్యనక్లే రాష్ట్రపతి కోటంలాసాగింది. మాయలమరాఠీవచ్చి, కళ్ళాలు తీసుకొని, అవసరమయినప్పుడల్లా కొరడా ఝళిపించక పోయినట్లయితే ఏ చెట్టునీడో చూసుకొని పడుకు తీసేవాళ్లం కూడాను. కథా సన్నివేశాల పొందికగాని, మార్పుగాని, వేగవంతమైన కథాగమనానికి సాయంచేసేలా లేవు. ఇందుకుతోడు తెచ్చుకొన్న పెద్దసెట్లకు పరిశద్దన్ని పెద్దపాత్రలు లేక, వున్న చిన్నవాటికే పెద్దసెట్లకు సరితదేలా చేసేందుకు జరిగినకృషికూడా కథకు ఎక్కువ మేలు చేయలేదు. అంతేగాక, ఈ పెద్ద సెట్ల ప్రతిభఅంతా భారతదేశపు సహజ సంపదలా అవినియుక్తంగానే వుండిపోయింది. ఛాయాగ్రహణం మామూలుగ్రహణం విశిష్టత లేవీ లేకుండా సామాన్యంగా వున్నాయి. దర్శకత్వంలోనూ, కథాసృష్టిలోనూ, ఎలా? ఎందుకు?-అలాంటి ప్రశ్నలనడిగించే అంశాలు కావలసినన్ని కనబడ్డాయి.

ఈ చిత్రంలో బాలనాగమ్మగా అంజలీదేవి; వాళ్ళమ్మగా హేమలత; పిన్నిగా సూర్యకళ; అడవిలో కనిపించి, రాజభవనానికి తీసుకుపోయి పెళ్లిచేసుకొని, ఆమెను మాయలమరాఠీ ఎత్తుకుపోతే శిక్కులు పద్దబాటు చేసేందుకుపోయి అఘరశిలుడాగా రాయయిపోయిన కార్యవర్ధిగా ఎన్. టి. రామారావు; తండ్రి మొదలుపెట్టిన పనిని పూర్తిచేసి, బాలనాగమ్మకు సినిమాత్రపరోపాల కత్వం కలిగించిన బాలవర్ధిగా మాస్టర్ సత్యనారాయణ; పామగంటి రాజాలకు మూడుతరాల 'ఫామిలీఫ్రెండ్' తలారిరాముడుగా రేలంగి వేషాలువేశారు. పాత బాలనాగమ్మలో చాకలి తిప్పడు వేషంవేసిన లంకసత్యం కొత్తదాంట్లో పులిరాజాగా ప్రమోట్ అయి, ఇదివరకు తనుచేసిన పనులు ఇప్పుడు చదలవాడ కుటుంబరావు చేస్తుంటే లోకం ఎటూ ఎందుకు పోతున్నది తెలియనట్లు చూస్తూ కాలంగడిపాడు. ఇంకా టి. కనకం, సీత, సి. యస్. ఆర్. ప్రభృతులుకూడా వేషాలువేశారు. వారు చేసినపనిని పటించారనడం త్వమార్గంగాని అతిశయోక్తి.

మాయలమరాఠీని మాయలమరాఠీనుంచి రక్షించి, బాలనాగమ్మకు దొరక్కుండా దక్కించుకోవాలని ప్రయత్నించి ఆ ప్రయత్నంలో బూడిదగా మారిపోయిన సంగుకథను రాజకుమారోచన, పాటలతో దాన్ని లలో పుదేశీయుల యాసతో చెప్పించి.

అయినా ఎలాగూ తప్పదుకనక, మా ఇంట్లోవాళ్ళంతా కనీసం మూడుసార్లయిన చూసేందుకు రావలసి వచ్చును. ఇప్పుడే వినిగా తీసిపెట్టడం మంచిది.


స్థాపితము: 1906. హెడ్డాఫీసు: ఉడిపి (సౌత్ యిండియా)

## ది కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

(షెడ్యూల్డు బ్యాంకు)

పై బ్యాంకులో డబ్బుదాచుకొనేందుకు ఏ సమయమైనా మంచిసమయమే.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, బొంబయి, మైసూరు, పశ్చిమబెంగాలులలో 53 బ్రాంచీలతో మరియు భారత రిపబ్లిక్ అంతటా ఏజన్సీలఏర్పాట్లుగల పై బ్యాంకులో అన్నిరకాల బ్యాంకింగు లావాదేవీలు జరుపబడుచున్నవి.

నెల్లూరు బ్రాంచి: 16/31, జొన్నలగడ్డవారి వీథి. ఫోన్. నెం. 203.

THE CANARA BANKING CORPORATION LIMITED.



## పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

## డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును

# పంచాయతీ ఎన్నికలు

( 4.వ పేజీ కొరవ )

గొల్ల నారయ్య, పుచ్చలపల్లి రమణారెడ్డి, బద్దిపూడి తిరపయ్య. పెండటివర్గం గాని సీనాపమితి అని పేరుపెట్టుకుంటే, రెండవ వర్గంవారు పౌరసమితి అని పిలుచుకొన్నారు. కమ్యూనిస్టులకు కొందరు ఖద్దరు గోష్ఠి కుల సహకారం లభించకుంటే మరొక రెండు స్థానాలు కమ్యూనిస్టేతరుల కొచ్చివుండేవి.

—ఓ. వి.

## అలగానిపాడు

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య జన్మభూమి యైన యీ గ్రామ పంచాయతీ ఎన్నిక 16 తేది జరిగింది. పాతప్రెసిడెంట్లద్వయం కోటారెడ్డి, వెంకయ్యగారలు ఒకపక్షంగా; యువకులు మానసబ్ రామచంద్రారెడ్డి, విద్యాసాగర్ రెడ్డిగారలు ఒకవర్గంగా హోరాహోరీగా పోటీ బడ్డారు. పాత ప్రెసిడెంట్లకు మూడు స్థానాలు, క్రొత్తయువకులకు నాల్గు స్థానాలువచ్చినవి.

ఎన్నికైన సభ్యులు:- పుచ్చలపల్లి ఈశ్వరచంద్ర విద్యాసాగర రెడ్డి, సోలా రామకృష్ణయ్య, ఈగ రమణయ్య, నారు రామయ్య; కుంకర వెంకయ్య, కవర్తపు రమణయ్య, చింతాటి రమణయ్య. వీరిలో చివరి మగ్గురు కోటారెడ్డి-వెంకయ్యవర్గానికి చెందినవారు.

శ్రీ విద్యాసాగర్ రెడ్డి అధ్యక్షుడు కాగలరు. ఈ యువకుడు పుచ్చలపల్లి సుందరయ్యగారి సోదరుని కుమారుడు. ఈ ఎన్నికలో రాజకీయ ప్రసక్తి లేదు; కేవలం గ్రామ పార్టీల ఆధారంగా పోటీలు జరిగినవి.

—ఓ. వి.

## సొల్లు ఇస్కపల్లి

పోటీలేని యీ గ్రామ ఎన్నికలో శ్రీయుతులు కొండూరు రాజగోపాల్ నాయుడు, చిట్టూరు సుబ్రహ్మణ్యం, తోట్లి వెంకయ్య, షేక్ పెద మౌలాసాహెబు, వావిల గోవిందు, పొన్నపూడి సుబ్బయ్య, పురిణి వెంకయ్య, కటికాల బాలకోటయ్య, శంగులూరు చిన్నయ్యగారలు సభ్యులుగా ఎన్నికైనారు.

## మానుగుంటపాడు

ఇది జిల్లాలో ముఖ్యమైన పంచాయతీ. గ్రామం పెద్దదైకాదు యీ ప్రాముఖ్యం. జిల్లాలో అధికారవర్గాన్ని ఎదిరించే వర్గానికి నాయకుడుండే గ్రామ మిది. జిల్లాలో ఏ గ్రామంలోనైనా పోటీ, ఎన్నిక తీవ్రత యీ గ్రామంలో వుండవలసింది. కాని ఆ సభ్యులు పోటీయేలేకుండా పోవడం విశేషం. 13 తేది జరిగిన ఎన్నికలో శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి వర్గంవారు ఎన్నికైనారు.

సభ్యులు:- శ్రీయుతులు పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, కోటి జానకిరామరెడ్డి, కోటి రామరెడ్డి, పాలిచర్ల జనార్దనరెడ్డి, పాలిచర్ల రామచంద్రారెడ్డి, గ్రంధి వెంకటసుబ్బయ్య శ్రేష్ఠి, జడ్డా సుబ్బరామయ్య, మనిమాల కోదండరామ రెడ్డిగారలు.

ఈ ఏకగ్రీవ ఎన్నికకు శ్రీ కేశాల హరి ప్రసాద రెడ్డి ప్రభృతులు దోహదమిచ్చారు.

—కొండూ సుబ్రహ్మణ్యం

## పార్లపల్లి

కోవూరు తాలూకా పార్లపల్లిలో మిత్రుల మధ్యనే పోటీ సంభవించింది. మునపలు శ్రీ కొసనా వీరారెడ్డి – శ్రీ దామవరపు వేణు గోపాలరెడ్డి వర్గాలు తారసిల్లినవి. అదపాలవారు వేణురెడ్డి పక్షంవహించారు. గెలుపు పూర్తిగా వీరికే లభించింది.

19 తేది పోటీలో గెలిచినసభ్యులు:- దామవరపు వేణుగోపాలరెడ్డి, ముంగమూడి వెంకురెడ్డి, శేషిరెడ్డి వెంకురెడ్డి, అడిపూడి దశరధరామరెడ్డి, మదపర్తి రమణయ్య, ఎల్లు సుబ్బయ్య, పర్వతాల వెంకయ్య.

## గండవరం

శేమిరెడ్డి సుబ్బరామరెడ్డి, మాగుంట దశరధరామరెడ్డి వర్గాలమధ్య పోటీజరిగి, మొదటివర్గం ఏడుస్థానాలు, రెండవవర్గం ఒక్కస్థానము పొందినవి. అంటే కోడూరు శ్రీనివాసులు రెడ్డిగారివర్గం గెల్చినదన్నమాట.

ఎన్నికైన సభ్యులు:- శేమిరెడ్డి సుబ్బరామరెడ్డి, కందిటి శేషారెడ్డి, కందిటి సుబ్బరామరెడ్డి, చుండి బలరామరెడ్డి, మజ్జిగ చంద్రశేఖరరెడ్డి, మనుబోలు బలరామరెడ్డి, బచ్చు శేషయ్య; పఠాన్ అబ్దుల్ గఫూర్ సాహెబు. చివరి సభ్యుడు దశరథరామరెడ్డి వర్గీయుడు.

—యం. చంద్రశేఖర రెడ్డి.

## చామదల

7 తేది అందరూ పాతవారే ఎన్నికైనారు. శ్రీయుతులు దొడ్డంరెడ్డి బాలురెడ్డి, పచ్చారి వెంకటేశ్వర్లు, సమాధి వెంకటసుబ్బయ్య, గనుపాటి నాగిరెడ్డి, ఐర్తుల చిన్నయ్య, కేబ్బుల వెంకయ్య, యామాల వెంకటస్వామి గారలు ఎన్నికైన సభ్యులు. శ్రీ బాలు రెడ్డి గారే అధ్యక్షులు కాగలరు.

—ఓ. వి.

## నెల్లిపూడి

కోట–వాకాడు ప్రాంతంలో యింత తీవ్రంగా జరిగిన ఎన్నిక మరొకటిలేదు. నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి (అంటే లింగారెడ్డి వెంకటరెడ్డి వర్గమన్నమాట, పార్టీలు ధీకొన్నవి. పంట – దేవాకూరులు రెండు కత్తుమాటాలుగా నిలిచినవి. ఎన్నిక వింత చూడడానికి రెండు నెలనుండి ప్రజలేగాదు వెంకటగిరి శాసనసభ్యుడుగూడా వచ్చారు. కలావు ఘోషణాలు, కమ్యూని షలహారాలు జరిగినవి. లొంగ్రైపేంట్ల ముదుసలులు, కర్చిబాలింతలుగూడా బండ్లమీద తీసుకరాబడి ఓటువేయించబడ్డారు. కడకు ఫలితం పూర్తిగా చంద్రశేఖరరెడ్డి వర్గానికే దక్కినది. ఒక వార్డులో వీరివర్గం 4 ఓట్లతో మాత్రం గెలిచింది. పి. ఎ. కె. కర్షియుడు మైలాంగం రామచంద్రయ్య శెట్టిగారు సవర్గయుంగా ఓడిపోయాడు.

గెల్చిన సభ్యులు:- కోటారెడ్డి రంగారెడ్డి, సన్నారెడ్డి రామసుబ్బారెడ్డి, శాంతి మునస్వామి, ముత్తుకూరు సుబ్బయ్య, బందిల చంగయ్య, యిల్తూరు వెంకటయ్యగారలు.

—ఓ. వి.

## రేపూరు

ఆత్మకూరు తాలూకా రేపూరుకు 16 తేది పోటీలేని ఎన్నిక జరిగింది. శ్రీయుతులు దేవిరెడ్డి నారాయణరెడ్డి, నాయుగుండ్ల చెంచయ్య, కాకూరు సుబ్బారెడ్డి, రేణంగి పేరయ్య, బోయిళ్ల వెంకటసుబ్బారెడ్డి, పచ్చా నాగయ్య, దొడ్డవరపు కామాక్షయ్యగారలు ఎన్నుకోబడ్డారు.

—ఓ. వి.

## వరిగుంటపాడు

ఉదయగిరి తాలూకా వరిగుంటపాడు పంచాయతీకి శ్రీ సుంకర వెంకటనరసయ్య, అండ్రి పెదఎల్లారెడ్డి, పేరేచర్ల నారయ్య, మూల చినమాలకొండారెడ్డి, అరెం కోటిరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, యాదాల నరసయ్య గారలు నిష్పోటీగా ఎన్నికైనారు.

—రహంతుల్లాసాహెబ్.

## మెట్టు

గూడూరు తాలూకా మెట్టు పంచాయతీకి, 14 తే., శ్రీయుతులు పుచ్చలపల్లి గోపాలరెడ్డి, మానమాల వెంకురెడ్డి, కటికాల రామకృష్ణయ్య, బొగ్గల రామయ్య, షేక్ కాశీసాహెబు, నాగలాపురం సీతారామయ్య, దామరపు వెంకటయ్యగారలు ఎన్నికైనారు.

—ఓ. వి.

## కావలిపేట

కావలి తాలూకా కావలిపేట ఎన్నిక కావలి–నెల్లూరు తాలూకాలను కలవర్చింది. నెల్లూరు కౌన్సిలరు, టవున్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అయిన శ్రీ పరుచూరు రామకోటయ్య ప్రభృతి కమ్యూనిస్టు నాయకులు కూడా వచ్చి పాల్గొన్నారు. ఎన్ని వ్యతిరేక శక్తులు పనిచేసినా 8 స్థానాలలో 7 కాంగ్రెసుకు వచ్చినవి. ఒక్కటి కమ్యూనిస్టులు పొందగలిగారు. అందులో కమ్యూనిస్టు తాలూకా రైతుసంఘం కార్యదర్శి రామా చెంచయ్య ఓడిపోవడం గమనించదగినది.

ఎన్నికైన సభ్యులు:- కాంగ్రెస్ వర్గం – తల్లపనేని వెంకటసుబ్బానాయుడు, పటూరి చెంచయ్యనాయుడు, చిమట సుబ్బానాయుడు, కుంకు తిరిపాలు, చిమట కోటయ్య, మన్నెం అంకయ్య, కొప్పర్తి పుల్లయ్య. విరోధి కమ్యూనిస్టు:- పెంచలపల్లి చిన్నకోటయ్య

—ఓ. వి.

## నెల్లూరుకు రైళ్ల రాకపోకలు

అక్టోబరు 1 తేదినుండి క్రింది కాలమానం ప్రకారం రైళ్ల రాకపోకలున్నవి.

| బండి వివరం | ఉత్తరం పోయేవి రాక | ఉత్తరం పోయేవి పోక | దక్షిణం పోయేవి రాక | దక్షిణం పోయేవి పోక |
|---|---|---|---|---|
| మద్రాసు–విశాఖపట్నం పార్శిల్ ప్యాసింజరు. | ఉ. 5–00 | 5–15 | రా. 8–44 | 8–59 |
| గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ | మ. 2–38 | 2–40 | మ. 11–50 | 11–53 |
| జనతా ఎక్స్‌ప్రెస్ | మ. 3–50 | 4–03 | ఉ. 9–45 | 9–50 |
| గూడూరు–బిట్రగుంట లోకల్ ప్యాసింజర్ | సా. 6–34 | 6–44 | ఉ. 7–40 | 7–50 |
| ఎయిర్‌కండిషన్డ్ ఎక్స్‌ప్రెస్ | రా. 7–59 | 8– 2 | ఉ. 6–16 | 6–18 |
| హౌరా మెయిల్ | రా. 11–50 | 11–55 | రా. 2–45 | 2–49 |
| మద్రాసు–విశాఖపట్నం ప్యాసింజర్. | రా. 12–13 | 12–23 | రా. 2–13 | 2–23 |
| విజయవాడ–రేణిగుంట ప్యాసింజర్ | ఉ. 3–18 | 3–33 | సా. 4–46 | 4–56 |

గమనిక:- ఎయిర్‌కండిషన్డ్ ఎక్స్‌ప్రెస్ సోమ శుక్రవారములలో మాత్రమే నడచును.



## ప్రకటన

1959 సంవత్సరం అక్టోబరు నెల 9 తేది శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వి. గోర్స్ ఎక్స్‌పోర్టింగ్ అండ్ ట్రేడింగ్ అసోసియేషన్ లిమిటెడ్ కంపెనీయొక్క రిజిష్టర్డు ఆఫీసులో ఈ క్రిందిసభ్యులు సమావేశమై 4–9–59 తేది గల అసాధారణ సర్వసభ్య సమావేశము నోటీసు ప్రకారం 2–10–59 తేది నాయిదా వేయబడిన ప్రకారం ఈ క్రింది స్పెషల్ రిజల్యూషన్ తీర్మానించడమైనది.

—: ప్రత్యేక తీర్మానము :—

ఈ కంపెనీ (నిర్వాహణయందు) సభ్యుల యొక్క సహకారము లేక ప్రారంభమునుండి నష్టపడుచు నిర్వహించుటకు వీలులేక పోయి నందున 31–12–57 తేదితో అంత్యమగు సంవత్సరపు ఆస్తివివరప్పట్టిక ప్రకారం రావలసిన బాకీలను, కంపెనీ ఆస్తులను విక్రయించి రాబడిన మొత్తములో ఋణదాతలకు కంపెనీ చెల్లించవలసిన బాకీలను చెల్లించి ఇంకా చెల్లించ లేని మొత్తమును పురంధర అండ్ కో వారి బాకీలో రద్దుపరాయించుటకు ఒప్పుకొన్నందున ఆ ప్రకారం (కంపెనీ అప్పవలసిన) బాకీలను పరిష్కారము చేసి ఈ కంపెనీని మెంబర్స్ వాలంటరీ వైండింగ్‌అప్ చేయించు టకు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ఈ తీర్మానము ప్రకారం వైండింగ్‌అప్ చేయుటకు వేరే లిక్విడేటరును నియమించిన యెడల వారికి జీతమిచ్చుటకు కంపెనీ ఆర్థికపరిస్థితులు బాగులేనందువల్లనున్ను కోర్టులోని దావాలు, డిక్రీలు వగైరాలను ఈ కంపెనీ మేనేజింగ్ ఏజంట్సు పురంధర అండ్ కో వారి మేనేజింగ్ పార్టనర్ పురంధర రెడ్డి జరిపించుచుండినందున ఈ కంపెనీకి వైండింగ్‌అప్ చేయుటకు లిక్విడేటరుగా సదరు పెజ్జాయి పురంధరరెడ్డిని నియమించుటవల్ల దావాలు, డిక్రీలు వగైరాలు ఆమలుజరుపుటకుగాని కంపెనీకి కర్చులు తగ్గించుటకు వీలుగానుండును కనుక పెజ్జాయి పురంధర రెడ్డి గారిని జీతము లేకుండా ఈ కంపెనీకి లిక్విడేటరుగా నియమించుచు ఏకగ్రీవముగ తీర్మానించుచున్నాము.

ఈ సమావేశమునకు హాజరయిన సభ్యులు. పెజ్జాయి పురంధర రెడ్డి, ఈదూరు దశరథరామిరెడ్డి, పెజ్జాయి రాజమ్మ, మొంబెత్రెడ్డి చిన చెంగారెడ్డి గార్లుమాత్రం. ఇట్లు,

పె. పురంధరరెడ్డి. మేనేజింగ్ ఏజంట్సు

## యలమంచిలి డి॥ ము॥ కోర్టులో

O. S. 153 of 57. E. P. 375 of 59.

కడ్మిశెట్టి రామస్వామి —వాది–(D. H.)

విద్యపు మునలయ్య —ప్రతివాది–(J. D.)

యీ పెంబరు డిక్రీబాకీ వగైరాల నిమిత్తం ప్రతివాది తాలూకు ధూములు పై కోర్టువారి యెదుట 23–11–59 తేది పగలు 11 గం॥ లగాయితు సాయంత్రము 5 గంటల వరకు యేలము వేయబడును. కావలసినవారు ఆ రోజున హాజరై వేలంలో పాడుకోవచ్చును.

—: షెడ్యూలు :—

కావలిపట్టణం డి॥ యలమంచిలి పబ్లి తి. నక్షత్రాలకొండ గ్రామంతాలూకా సె 1/1-A ను కట్టా భూపతు సర్వే నెం 10 ను యు 113–90 సెంట్లు జిరాయితీ మెట్టభూములు 4 ప్రక్కలు హద్దులు సరిగా విచారణము వారి స్టేటు గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పర్యావసానం 1. వస్తువు రూ. 300/- ఉం.

,, 2. వస్తువు రూ. 400/- ఉం.

,, 3. వస్తువు రూ. 300/- ఉం.

,, 4. వస్తువు రూ. 300/- ఉం.

గుంటూరు శ్రీహరిపంతులు,

వాది ప్లీడరు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు.17

## నూజివీడు డిస్ట్రిక్టు మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

S. C. 65 of 57. E P 285 of 58.

షేక యమాంసాహేబు —D. H. R.
మహమ్మద్ బేగ్ సాహెబు —J. D. R.

ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని పై కోర్టువారు 16-11-59 తేదీన పగలు 10 గంటల నుండి యేలము వేయుదురు.

—: షెడ్యూలు :—

కృష్ణాజిల్లా, తిరువూరు సబురిజిస్టర్ ఇలాకా కొల్లివారిద గ్రామంలోని ప్రతివాదికి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగినట్టిన్ని ఈ నెంబరు డిక్రీ బాకీక్రింద యేలము కావలసిన స్థిరాస్థి వివరము:-

1-వ అయిటము:- నెం 122 రు పట్టా డి|| నెం 480 రు, భు 3-90 ట్లలో దక్షిణ వైపు య 1-00 ట్లు మెరక భూమికి హద్దులు:- [తూ] వెల్లంకి వరసయ్య [ద] యీ వరసయ్య [ప] రస్తా [ఉ] షేక మస్తాం సాహెబు. యీ హద్దులమధ్య రూ. 1/- శిస్తుగల ఘమారు య 1-00 ట్లు మెరక భూమి మాత్రం. ఘమారు కిమ్మతు రూ. 50/- లు కోర్టువారు నిర్ధారిత రూ. 300/- లు.

2-వ అయిటము:- నెం 240 రు పట్టా డి|| నెం 100/2 రు య 0-66 ట్లు పల్లం భూమికి హద్దులు:- [తూ] గాదె నాగభూషణం తా|| భూమి [ద-ప] వాగు [ఉ] వాగుబండి నాగభూషణం పేర గ్రామలెఖలలోవుండి ప్రతివాది స్వాధీన హక్కు భుక్తములలో వున్న భూమి. యీ హద్దులమధ్య రూ. 4/- లు శిస్తుగల య 0-66 ట్లు పల్లంభూమి మాత్రం. ఘమారు కిమ్మతు రూ. 200/- లు కోర్టువారు నిర్ధారిత రూ. 200/- లు.

3-వ అయిటము:- నెం 12/2 రు పట్టా డి|| నెం 100/1 రు, య 1-18 ట్లలో దక్షిణవైపు య 0-28 ట్లుకు హద్దులు:- [తూ] బత్తుల లక్ష్మయ్య - గాదె నారాయణగార్ల పల్లం భూమి [ద] మంతెన నారాయణ భూమి [ప-ఉ] రోడ్డు. యీహద్దులమధ్య రూ. 5/- శిస్తుగల య 0-28 ట్లు పల్లంభూమి మాత్రం. ఘమారు కిమ్మతు రూ. 500/- లు కోర్టు వారు నిర్ధారిత రూ. 500/- లు.

—గుడిపాటి గంగరాజు,
D. H R. అడ్వొకేటు.

## నెల్లూరు డి|| ము|| కోర్టులో

O. P. No. 27 of 1959.

(1) పువ్వులపల్లి సుబ్బరామిరెడ్డి (2) లేబూరు కేశమ్మగార్లు - సాకీను - కోడూరుపాడు - నెల్లూరుతాలూకా —పిటీషనర్లు.

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా:- యీ నెంబరువ పిటీషనర్లు నెల్లూరు తాలూకా కోడూరుపాడు గ్రామకాపురస్తురాలు పువ్వులపల్లి సుబ్బరామిరెడ్డిగారి భార్య లేటు రమణమ్మగారికి రావలసిన బాకీలు రాబట్టుకొను నిమిత్తం సక్సెషన్ సర్టిఫికేటు ఇప్పించవలెనని పిటీషనర్లు పిటీషను దాఖలు చేసియున్నారు. ఆక్షేపణ ఉన్నయెడల పై కోర్టువారి యెదుట 28-10-59 తేది పగలు 10 గం||కు హాజరై తెలుపుకోవలయును.

—కె. వి. రమణారెడ్డి, పి|| అడ్వొకేటు.

# ★ ఇదీ లోకవృత్తం ★

(3 వ పేజీ తరువాయి)

అరబ్బుల రాజ్యాలకు అరబ్బులు ఇన్నాళ్ళకు అధికారులైనారు. ఈ అధికారులు ఐదారు సుల్తాను షాహీ చలాయించుకుంటూ పరస్పరం శత్రుత్వం సాధించుకుంటే, ఈ దేశాల ప్రగతి కష్టసాధ్యం.

రెండవలోకం : యూదులమీద కత్తిగట్టడం. ఇజ్రాయిలును అరబ్బులు కాపాడితే, అరబ్బీ దేశాన్నంతా క్షణంలో యూదులు వశ్యశ్యామలం చేస్తారు. అరబ్బీ రాజ్యాలను అద్భుతంగానడిపే సలవులను ఇజ్రాయిల్ సప్లయి చేస్తుంది; అరబ్బులను శక్షణ చేస్తుంది కూడా.

అరబ్బీరాజ్యాలు పెద్దపెద్ద భూమందుల గుప్పిటలోనుంచి మిలిటరీ నేతల పాలబడినవి. వీరు వాతవ్యవస్థను ప్రేమించేవారు గారు. కమ్యూనిజమను వీరికిగిట్టదు. అట్టికరి, యూదుల శక్తి, యుక్తులు వీరికి లభ్యమైతే, వారు సిద్ధం చేసే అరేబియాలో కమ్యూనిజంమీద వ్యామోహమే వుండదు.

అందువలన కెయిరో—బాగ్దాద్—బైరూటు లంఒప్పందం ఒకటి కావలెను. అరబ్బీ శ్రేయోభిలాషులు దీనికై ప్రయత్నించవలెను.

యూదులను చెడగొట్టి ఎవ్వడూ యింతవరకు బాగుపడలేదు. ఇది గమనార్హం.

◆ ◆ ◆

ఇదే సమయం IDA సంచలనానికి. IDA ఒక సంస్థపేరు. అంతర్జాతీయంగా అంతాకలసి వెనుకబడివున్న మనబోంట్లను ఆర్థికంగా ఉద్ధరించడానికి సాయపడే సంస్థ అది.

లోకోద్ధరణకు అమెరికా ముందట పూనుకోకతప్పలేదు. పూనుకుంటే అంతా తననెత్తికే కూలేటట్లయింది. దేశంలోని కలుకుబడిగలవారు ఆక్షేపించారు. అంతట 'అంతర్జాతీయ కమ్యూనిజం మా కొక్క రికే కత్రువా, మీకూనా?' అని అమెరికా మిగిలిన మిత్రమండలి వారిని అడిగింది. 'అందరికీని' అనే సమాధానం వచ్చింది. 'ఐతే, రండి, మాతోబాటు బడుగు దేశాల వృద్ధికి సాయపడండి. ఎంత భారమని నేను మోయను? ఎన్నాళ్లు?' అని అమెరికా సాగదీసింది. దాని పర్యవసానం IDA.

మన దేశాయిగారు దానిమీద ఆశపెట్టుకునే వున్నారు. ఆయన కృషి ఫలిస్తే మనకు సాయానికి కొరవవుండదు.

ఇతర పరిశ్రమల్యాలగాక ఆయాదేశాల కంపెనీలు, పారిశ్రామికులు, వ్యాపారులు, బ్యాంకులు మనకు సాయపడడానికి అనువుగా ఒక మార్గాన్వేషణ సంస్థకూడా సృష్టింపబడింది.

ఇదంతా బాగానేవుంది గాని, కమ్యూనిజంవల్ల బాధకగ్గితే మనకీమహామహులంతా సాయపడుతారా? సాయపడుతారని నానమ్మకం— అందులో వారికి ఆకర్షణీయమైన లాభాలను మనం చూపగల్గితే. సాయం లేనిది మనప్లానింగ్ నెగ్గదు. కావున సాయంపొందే మార్గాలన్నీ వెతకండి—అదే కర్తవ్యం.

◆ ◆ ◆

చంద్రమండలాన్ని, కుజుడి నవగ్రహాలను మనం ప్రవేశించగలం. కాని ఒక్క గ్రహంలో ఎన్ని పాట్లు పడుతున్నామో చూడండి. సాధారణమైన ఆకలి, దప్పుల సమస్యను, ఒకర్ని చంపకుండా ఒకరు జీవించే సమస్యను పరిష్కరించలేకున్నాము. మనిషిని మన్నికస్థాయికి తేవలెనని మహాత్ములెన్నాళ్ళుగా అనేక ప్రయత్నాలు జరిగినవి, జరుగుతున్నవి. కాని బాహ్యప్రపంచంలో మనం సాధించగల్గిన దానికీ, అంతరంగికంగా సాధించగల్గేదానికీ పెద్ద అంతరం ఏర్పడింది. ఇది అపాయకరం. కోతికి కొబ్బరికాయ దొరికినట్లు కారాదు.

మన ఋషులకాలంలో, అంతరంగాన్ని అఖండంగా సాధించి, బాహ్యప్రపంచాన్ని లెక్కచేయని కథలెన్నో విన్నాం. ప్రస్తుతం అందుకు మక్కెదురుగా వ్యవహారం సాగితే పెద్ద చిక్కే వస్తుంది.

లోపల—వెలుపల మహాప్రపంచాలు, అనేక గ్రహాలు, అనేక స్థాయీ భేదాలు, అనేకశక్తుల సమ్మేళనంలో నిత్య సంగ్రామం వుంటూవున్నవి. అందువలన కృశ్చేవ్-ఐక్ వంటి వారలకు హిరణ్యకశిపునికి ప్రహ్లాదుడు బోధించిన సూత్రాన్నే వల్లించక తప్పదు: లోకములన్నియును గడియలోన జయించిన వాడవు! ఇంద్రియాలేకము జిత్తముగ గెలువలేవవు! నిన్ను నిబద్ధుజేయుచు ధీరశత్రుల ద్వేరప్రథన్నులజేయుము! ప్రాణికోటిలో నీకు విరోధిలేడొకడు! నేర్పున బ్రోడుము దానవేశ్వరా!!

◆ ◆ ◆

గోవా సంగతి కొట్టుకొచ్చింది. ప్రజల స్వాతంత్ర్యవాంఛ న్యాయంగా కచ్చేరీలలో పరిష్కారం కాగల్గితే, లోకంలో ఇన్ని విప్లవాలెందుకొస్తుడుతవి? లేక ఇంతలో ప్రపంచం విపరీతంగా మారిపోయిందనుకుందామా? చివరకు ఏ సమస్య ఎవ్విధంగా పరిష్కారం కావలెనో తన్విధంగానే అవుతుంది.

—

## రాజధాని కబుర్లు

(3వ పేజీ తరువాయి)

చూస్తే, ఒక చిన్నబస్సులో తప్ప యీణం చేసేంతమందిని, కన్నుమూసి కన్నుతెరిచేలోపు, పాతకాలకు చేరకేస్తాడు, బస్ కాకిరాయిలోనే!

ఇంతటి బహుళ ప్రయోజనమైన, బహుముఖోపయుక్తమైన రిక్షాపై పోలీసులు కన్నువేశారు జంటనగరాలలో. రిక్షాలకు, రిక్షా డ్రయివర్లకు లైసెన్సు లివ్వటంలో అనేక అవకతవకలు జరిగాయి; జరుగుతున్నాయి. ఇవన్నీ ఆధారంగా చేసుకొని, ఐ. యన్. టి. యు. సి. వెంకటస్వామి రంగంలోకి దూకాడు. మంత్రులవద్దకు రాయబారాలు నడిపారు. ఇంతలోనే హఠాత్తుగా అలహాబాద్ హైకోర్టు తీర్పువచ్చింది. రిక్షావృత్తి అవలంబించే హక్కు రాజ్యాంగరక్షితమైన ప్రాథమిక సత్వాలక్రిందకే వస్తుందనీ, కాబట్టి రిక్షావాలా వృత్తి అవలంబన కవరోధాలు కల్పించరాదనీ అలహాబాద్ హైకోర్టు తీర్పు యిచ్చింది. దీంతో వెంకటస్వామి ఉప్పొంగిపోయారు. 'రిక్షావాలా జిందాబాద్' అన్నారంతా.

కాని రిక్షావాలా అసలు సమస్య సమస్యగానే ఉండిపోయింది. జంటనగరాలలో 20 వేల రిక్షాలున్నాయి-లైసెన్సులున్నవీ, లేనివీ కలిపి! వీటిలో నూటికి ఒక్కటిమాత్రం స్వంత యజమానులైన రిక్షావాలాలవి. ఈ స్వావలంబనలేని, అట్టే పెద్ద సమస్యలు లేవుగాని, కరావలంబనలకు తలలో వెంట్రుకలన్ని సమస్యలు! ఒక యజమానికి, కోటా పవా రూపాయి చెల్లించుకొనే అద్దెయిరూపాయి (2-8-0) పగలుకిరాయ్ అనే మొత్తం చెల్లించుకోవాలి. ఇకపోతే రిక్షావాలాకు మిగిలేది అంతంతమాత్రమే! యజమానులలో కొందరు రిక్షావాలాలున్నారు. వంద, రెండు వందలు రిక్షాల భూమందులుకూడ బలంగానే ఉన్నారీ జంటనగరాలలో. వారి దోపిడీ విధానంతో విసిగి, వేసారి, కమ్యూనిస్టులను నమ్ముకొని ప్రయోజనం లేదనుకొని రిక్షావాలాలు ఐ. యన్. టి. యు. సి. ఆశ్రయం కోరారు.

సంఘబలం సమకూడిన తోడుతనే, అలహాబాద్ హైకోర్టు ఉత్తరువునుల్లేఖిస్తూ, అధికార వాలమునా, లైసెన్సులు రగడలు లేకుండా చేస్తున్నాడు వెంకటస్వామి. దాంతో రిక్షావాలాల్లో ఆత్మబలం అధికమైంది.

ఇక యిప్పుడు కొత్తనినాదంతో నడవాలని ప్రయత్నిస్తున్నారు. 'దున్నేవాడికే భూమి, గీసేవాడికే తాడి' అన్నట్లుగానే, 'లాగేవాడికే రిక్షా' అనే నినాదంగురించి తీవ్రంగా ఆలోచనలు జరుగుతున్నాయి.

గృహనిర్మాణములు, చేతివృత్తులకు అనేకరకాల సహాయం చేస్తున్న ప్రభుత్వం, అదే పథకాన్ని రిక్షావాలాలకుకూడ విస్తరింపజేయవచ్చు. లైసెన్సులు మున్సిపాలిటీ యిస్తుంది కాబట్టి మున్సిపాలటీలద్వారా, హౌసింగ్ సహకారంతో యీ స్కీము అమలుజరుపచూడవచ్చు. హైదరాబాద్ నగరంలో వున్న 20 వేల రిక్షాలను, ఉన్నవాటినున్నట్లుగా అయారిక్షావాలాలకు ఖరీదుచేసి యివ్వటానికి మొత్తంమీద 40 లక్షల రూపాయలకు మించదు. ఈ 40 లక్షల రూపాయలను, 6% వడ్డీతో, యేడాదిలో తీర్చుకునే పరతుమీద, ఆయా రిక్షావాలాలకు, యితర పూచీలు, మోటుకరుల జామీనులమీద కొనియిస్తే, యిప్పటిలాగే యింకో ఏడాది కిరాయి కట్టుకుంటే, రిక్షాలన్ని లాగేవారివే ఔతాయి. గృహనిర్మాణములకాక ఈ స్కీము అమలుజరిపే విషయమై తీవ్రంగా యోచించాలని, శ్రీ వెంకటస్వామి ప్రతిపాదించబోతున్నాడు. ఇది జరిగితే, కాంగ్రెసు ప్రభుత్వాలకు ప్రతిపత్తిలోను కార్మికజనాలిలో హారతులు తరతరాలు భాయమౌతుంది. శీఘ్రస్య శుభం.

—

## పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### వాయుసహిత విపరీతవృష్టి

అక్టోబరు 24 తేది మొదలు 31 తేది వరకు జలచంద్ర, బుధ గురు వృశ్చిక జలరాశి సంయోగ, శుక్ర పార్శ్వస్థిక మఘాకంచక సంచార, ఇట్లు వాయుసహిత విపరీతవృష్టి యేండును.

### స్వాతికార్తె

అక్టోబరు 24 తేదీ శనివారం సాయంత్రం గం. 6-46 నిముషములకు స్వాతికార్తె ప్రవేశం, మండూకవాహనమువలన వర్షం తక్కువయగును.

### అక్టోబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 24 శని | సప్తమి | ఉ | 7-39 గం. ప. |
| 25 ఆది | అష్టమి | ఉ | 8-57 గం. ప. |
| 26 సోమ | నవమి | ఉ | 9 39 గం. ప. |
| 27 మంగళ | దశమి | ఉ | 9-59 గం. ప. |
| 28 బుధ | ఏకాదశి | ఉ | 9-49 గం. ప. |
| 29 గురు | ద్వాదశి | ఉ | 9-10 గం. ప. |
| 30 శుక్ర | త్రయోదశి | ఉ | 8- 2 గం. ప. |

మరా:- అక్టోబరు 31 తేదీ నరకచతుర్దశి, దీపావళి.

—

# జనవాణి

ఈ శీర్షిక క్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు. —సం. జ. రై.

## కావలితాలూకాలో క్షామపరిస్థితులు

వరుసగా వర్షాలుపడక గత నాల్గు సంవత్సరాలుగా కావలితాలూకా మెట్ట ప్రాంతాల్లో పంటలు పండలేదు. ప్రజలు అన్నము కు, కట్టుగుడ్డకు కరువై పడరాని బాధలు పడుచున్నారు. మఖకార్తెలో కురిసిన కొద్దివర్షాలకు వేసిన ఆరుక, ఆముదాలు, కంది, పెసర, పెద్దజొన్న, పిల్లిపెసరపైరు, యిప్పటివరకు వర్షాలులేనందున ఎండిపోయినవి. నిదకల వారికి గురయి ఆరుకపంట నష్టమై పోయింది. పశుగ్రాసము అయిపోయింది. తుదకు మనుష్యులకు, పశువులకు త్రాగేందుకు నీరులేదు.

కొండాపురం ఫిర్కాలో మెట్టప్రాంతాల గ్రామాదులరైతుల పరిస్థితి ఘోరంగా వుంది. అనేక కుటుంబాలు వలసపోవుటకు సిద్ధంగావున్నవి.

ఇట్టి దుస్థితిలోనే ఎస్టేటు గ్రామాలలో 1357, 1358, 1359 ఫసలీల కిస్తులు, వ్యవసాయ ఋణములు, సహకారసంఘాల అప్పుల పాతబాకీలను వసూలుచేయడంలో ప్రజలు మరీ భీతావహులై పోతున్నారు. ఈ బాకీల వసూళ్లను తక్షణం ఆపి చేయాలనీ, కరువుపనుల క్రింద తిమ్మసముద్రంనుండి ఆదిమూర్తిపురం వరకు రోడ్డుపని, క్షామపరిస్థితులనుండి ప్రజలను రక్షించాలని ప్రభుత్వమును కోరుచున్నాను.

—వేములపాటి సుబ్బరాయుడు,
ఆదిలక్ష్మీపురం.

◆ ◆ ◆

కావలితాలూకా పూర్తిగా వర్షాధారపు ప్రాంతం. ఈ సంవత్సరం యిప్పటి వరకు వర్షాలు కురియనందున సజ్జ, రాగి ఆనాలేక పంటలుమాత్రమే పండినవి. వరిపైరు అసలు వేయబడనేలేదు. క్షామం తాలూకా అంతటా తాండవంచేస్తున్నది. తిండిగింజల ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. ధాన్యం పుట్టి 370/- మొదలు 400/- ల వరకు అమ్మబడుతున్నది. సజ్జలు, రాగులు, జొన్నలు ధరలు యింకా హెచ్చుగానే వున్నవి. ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా పడిపోయింది. ప్రజలు వలసపోతున్నారు. పులిమీదపుట్రి అన్న సామెతగా యీ సమయంలో కిస్తుల, ఋణాల వసూళ్లకు రెవెన్యూ అధికారులు గ్రామాలపైబడి హంగామాచేస్తూ, ఆస్తి పాస్తులను జప్తు చేసి, రైతాంగాన్ని వికరీతంగా బాధిస్తున్నారు. రైతులు పాడలిపోతున్నారు.

కావలి తాలూకాను క్షామప్రాంతంగా ప్రకటించాలనీ, కిస్తుబకాయి వసూళ్లను వెంటనే ఆపుచేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

—దామా చెంచయ్య,
కార్యదర్శి, తాలూకా రైతుసంఘం.

*

### కలికివాయి బిట్రగుంట సహకార సంఘం

మా గ్రామ సహకారసంఘము, మా గ్రామ ప్రజలకు ఉపయోగపడడంలేదు. 30 సంవత్సరాలుగా నేను యీ సంఘంలో సభ్యుడుగా వుంటూ, యిది అనుభవపూర్వకంగా తెలుసు కున్నవిషయం. మా సహకార సంఘానికి 24-12-58 తేదిన మంజూరు అయిన అప్పు మొత్తమును తీసుకొచ్చి, 10-2-59 తేది వరకు రెండు నెలలకుపైగా ఎవ్వరికీ పంపకం గావించలేదు. మా సహకార సంఘాధ్యక్షుణ్ణి అడుగగా, యింకా డబ్బురాలేదని చెప్తూ వచ్చాడు. ఈ మధ్యకాలంలో ఆ డబ్బు ఏమైనదో తెలియకున్నది. మా గ్రామ సహకారసంఘంపై ప్రభుత్వం యికనైనా చర్య తీసుకోనగలదని ఆశిస్తున్నాను.

—చిమ్మిరి రామకృష్ణయ్య
కలికివాయిబిట్రగుంట,

## ★★ పల్లెలు ★★

(4.వ పేజీ తరువాయి)

### గాంధీ జయంతి

మారెళ్ల:- శాసనసభ్యులు శ్రీ డి. వి. రమణారెడ్డిగారి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. కాంగ్రెస్ పతాకములు కొత్త మారెళ్లలో రమణారెడ్డి, పాత మారెళ్లలో పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ గార్లపాటి నారాయణగారలు ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగిన సభలో గాంధీయ సిద్ధాంతాలు, కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రజాభ్యుదయ కార్యాలు వివరించబడినవి.

—పి. సి. యస్. ప్రకాశరావు.

* * *

ముదివర్తి:- బోర్డు ప్రాథమిక పాఠశాల అధ్వర్యాన పుదయాన్నే పతాక ప్రతిష్ఠ, బాలబాలికల వుత్సవం, శ్రీ దేవిరెడ్డి సుందరరామరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగినవి. బీద పిల్లలకు పలకలు, పుస్తకాలు, అందరు పిల్లలకు మిఠాయిలు పంచబడినవి. గ్రామస్తులు పూర్తిగా సహాయపడినందుకు కృతజ్ఞత.

—బి. వెంకటసుబ్బయ్య

### కావలి ఆటలపోటీలు

యంగ్ జాలీఫ్రెండ్సు అసోసియేషన్ ఆధ్వర్యాన 9, 10, 11 తేదులలో ఆటల పోటీలు నిర్వహించబడి, అన్ని బహుమతులు కావలి క్రీడాసంఘాలే పొందినవి. ఫుట్‌బాల్‌లోమాత్రం రామాయపట్నం శాంతి క్లబ్బు గెలిచింది. బ్యాడ్‌మింటన్ పురుషుల, యిద్దరు ఆటలో కావలి జైహింద్ టీము; చెడుగుడులో ఓల్డుటౌన్ రైసింగ్ స్టార్ టీము విజయము గాంచినవి. 11 తేది జరిగిన సమావేశంలో డాక్టరు పొన్నూరు వెంకట్రామయ్యగారు బహుమతుల పంపకం జరిపారు.

—ఓ. వి.

### కనిగిరి సోషలిస్టుసభ

పట్టణ సోషలిస్టుపార్టీ సమావేశం, 6 తేది, అడ్వొకేటు శ్రీ బచ్చలి వెంకటనారాయణరావుగారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 30 మంది కార్యకర్తలు వచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ యస్. ఏ. రవూఫ్, బి. వి. నారాయణరావు, జి. వెంకటేశ్వర్లు, పి. కృష్ణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

భారత సరిహద్దులను చైనా ఆక్రమంగా ఆక్రమించడాన్ని ఆక్షేపిస్తూ, వారిని ఆ ప్రాంతాలనుండి వెళ్లగొట్టుటలో భారత ప్రభుత్వాన్ని అన్నివిధాల సమర్థిస్తూ తీర్మానించబడింది. చౌకడిపోలుపెట్టి కనీసం రూపాయకు రెండుసేర్లబియ్యం అమ్మించాలని; కనిగిరి పంచాయతీ ఎన్నికలలో సోషలిస్టుపార్టీ అభ్యర్థులను నిలపాలని; మాచ్ ఫండ్ విద్యుచ్ఛక్తి, మంచినీటి సౌకర్యాన్ని కనిగిరి పట్టణానికి కల్గచేయ వలసిందిగా కూడాకోరుతూ తీర్మానించబడింది.

—ఓ. వి.

### పామూరు సభ

పామూరు ప్రాంతీయ ఇ. డి. వుద్యోగుల సమావేశము 4 తేది జరిగింది. 60 మంది ఇ. డి. వుద్యోగులకుపైగా హాజరైరి. యస్. పి. యం. శ్రీ కాశేపాగారు అధ్యక్షతవహించిరి. జిల్లా కార్యదర్శి శ్రీ ఖాదర్ హుసేన్, సహాయ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసు, క్లాసు III కార్యదర్శి శ్రీ యస్. జయరామరావు, దుత్తలూరు యస్. పి. యం. శ్రీ కేశవయ్య ప్రభృతులు పాల్గొన్నారు. ఇ. డి. వుద్యోగుల సాధకబాధకాలనుగూర్చి రిపోర్టులోనివి, సాకల్యంగా చర్చించారు. అయ్యవారిపల్లె ఇ.డి.డి. ఏ. కె. యల్లమంద అకాల మరణానికి సానుభూతి తెల్పబడింది. శ్రీ టి. కృష్ణమూర్తిగారి ధన్యవాదములతో సమావేశ కార్యక్రమం ముగిసింది.

—బి. మాలకొండయ్య

### బ్రహ్మదేవం టీచర్లు

హెడ్మాస్టరు శ్రీ పి. కొండయ్య, యం. ఏ. బి. యిడి. ‘ఆకాల బదిలీ’ సందర్భంలో, వారి గౌరవార్థం, బ్రహ్మదేవం కేంద్ర ఉపాధ్యాయులు 3 తేది సభ, తేనీటివిందు జరిగినవి. పంచాయతీ అధ్యక్షుడు, ఈదల వెంకటరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు వుపన్యసిస్తూ, ఎవరో పిర్యాదులు చేశారని వుపాధ్యాయులను బదిలీచేయడం అన్యాయమని, అర్జీలోని విషయాలను ఏ ఒక్కదానిని ప్రత్యేక విద్యాశాఖాధికారి వద్ద రుజువు పరచలేకపోయారని, తాము స్పెషల్ డి. ఇ. ఓ. గారి నడిగితే, పీరి బదిలీలు మామూలుగానే జరిగాయని చెప్పారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి, మహిమలారులో పనిచేస్తుండిన కొండయ్యగారిని, అప్పటి డి. ఇ. ఓ. గారి అనుమతితో, బ్రహ్మదేవం తెచ్చుకున్నామని, వారు పై తరగతులు ఎత్తివేసే అవసరం లేకుండా, పాఠశాలను అభివృద్ధికి తెచ్చారనికూడా వెంకట్రామరెడ్డిగారు చెప్పారు. ఇలాంటి ‘అక్రమ బదిలీల’ను ఎదుర్కొవాలంటే వుపాధ్యాయసంఘాలను బలపరచుకోవలసిందిగా కోరారు. కొండయ్యగారి కృతజ్ఞతతో, ఫోటో అల్పాహార విందులతో కార్యక్రమం ముగిసింది.

— పి. కృష్ణమూర్తి

### విడవలూరు పశువుల ఆస్పత్రి

స్వర్గీయ అడపాల రామచంద్రారెడ్డి స్మృతి చిహ్నంగా, శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డిగారిచే నిర్మించబడిన పశువుల ఆస్పత్రి ప్రారంభోత్సవం జిల్లా పశువుల శాఖాధికారిచే గావించబడింది. చుట్టుప్రక్క గ్రామ రైతులు యీ అవకాశాన్ని వినియోగించుకుందురుగాక యని కోరుచున్నాను.

—కె. వి. రమణారెడ్డి
వెటర్నరీ అసిస్టెంటు సర్జన్

### ఎవరీ పిల్లవాడు?

సుమారు అయిదు సంవత్సరముల వయస్సు వుంటుంది. నల్లగా పొడ్డుగా వుంటాడు. బస్సులో ప్రయాణం చేస్తూ 10 తేది సంగం వద్ద నిలబడిపోయాడు. తల్లిపేరు కమలమ్మ, తండ్రిపేరు రాఘవయ్య అని చెప్తున్నాడు. ఊరుపేరు చెప్పలేకున్నాడు. పిల్లవాడు నా స్వాధీనంలో వున్నాడు. ఈ పిల్లవాడు ఎవరోవచ్చి తీసుకుపోవచ్చును.

—గిద్దలూరు కొండయ్య,
సంగం.

### కావలి సబుజడ్జి కోర్టులో

O. S. No. 2 of 1958.
E. P. No. 51 of 1959.

గొట్టిపాటి సుబ్బయ్యనాయుడు —వాది.
తొంపలి కుచేలకృష్ణసుబ్బారెడ్డి గారా—ప్రతివాదులు.

యీక్రింద వివరాలైన ఆస్తిని యీ కోర్టులో 9-11-59 తేదీన పగలు 11 గంటల నుండి యీలము వేయబడును.

వాదితరపున దాఖలైన A-షెడ్యూలు:-

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా కావలి సబ్‌రిజిస్ట్రారులో చేరిన కావలి టౌన్ II గ్రామంలో 30-11-42 తేదిన శేషిరెడ్డి వెంకారెడ్డివల్ల ప్రతివాదులు విక్రయం చేసుకొని స్వాధీనానుభవములో యుంచుకొని హక్కుగలిగియుండే: (1) నెం 284 రు పట్టా దాఖలా కోటమారాజు సర్వే నెం 1477-1 రు యకరు 1-79 సెంట్లు కిస్తు రు. 10-10-0 లు గల భూమిన్ని.

(2) డిటో గ్రామంలో కావలి పంచాయతీ బోర్డు నెం 3 రు వార్డులో బొడ్డుపూర వారివీధిలో ప్రతివాదులకు హక్కు అనుభవం కలిగియుండే అసెస్మెంటు నెం 683 రు మిద్దె వగైరా యిండ్లు ఖాళీస్థలము హద్దులు:- [తూ-ద] రాజవీధి [ఉ] కనుమర్లపూడి సాంబయ్య స్థలము [ప] బొడ్డుపూర పక్కీరయ్య కాలువకు స్థలం. యీహద్దులలోని క్రిందిమిద్దె కట్టుబడి సుమారు 10 అంకణములున్నూ, పెంకుటిల్లు కట్టుబడి 5 అంకణములున్నూ, పైమిద్దె కట్టుబడి సుమారు 2 అంకణములున్ను, యీమిద్దెకు తూర్పుకట్టు దించివుండే 1 అంకణము కొయ్యకోల పెంకుటు పంచయున్నూ. యీ యిండ్లకు అమర్చి వుండు తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అరిమరలున్నూ, దూలాలు, దంతెలు వగైరాలున్నూ, యిండ్ల అడుగుస్థలమున్నూ యీ యిండ్లకు [తూ-ఉ-ప] వుండే ఖాళీస్థలమున్నూ కలిసి 40 అంకణములున్నూ, యీ యిండ్లకు [తూ-ఉ-ప] వుండే ప్రహరీ గోడలున్నూ - దొడ్డిస్థలములో వుండే బావిన్ని.

B.-షెడ్యూలు:-

నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్ యిలాకా కోవూరు తాలూకా అల్లూరు సబ్‌రిజిస్ట్రారులో చేరిన అల్లూరుపేట గ్రామంలో 4.వ ప్రతివాది పేరవుండి ప్రతివాదులు అందరూ హక్కు అనుభవం కలిగియుండే నెం 42 రు పట్టా యినాం సర్వే నెం 1977 రు ఇనాం మాగాణి యకరు 2-55 సెంట్లు. డిటో పట్టా దాఖలా ఇనాం మాగాణి సర్వే నెం 1978/2 రు యకరు 1-45 సెంట్లు. కలిసి:- యకరు 4-00 సెంట్లు భూమిన్ని, యీ భూమిలో వుండు సర్వహక్కులున్నూ గల భూమికి హద్దులు:- [తూ-ద-ఉ] పంటకాల్వ [ప] రామచంద్రరెడ్డి తాలూకు యీ సెంబరులోని భూమి. యీ హద్దులలోని యకరు 4-00 సెంట్లు భూమిన్ని.

—టి. రామమూర్తి - వాదిఅడ్వొకేటు.



# వార్తలు-వ్యాఖ్యలు

( 5-వ పేజీ కొరవ )

అని చైనా నాయకులు వాదిస్తున్నారని చెప్పినదానిలో నిజమెంతో తెలియడంలేదు. అజయఘోష్, పి. సి. జోషీ, భూపేశగుప్త, సంకూరి ప్రసాదరావు ప్రభృతులు, చైనా కమ్యూనిస్టు నాయకులు మావో, లీ షావ్ చీ, చౌఎన్-లై, వియత్నాం అధ్యక్షుడు హోచి మిన్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి సుస్లోవ్‌లతో కలసి జరిపిన సుదీర్ఘమైన మంతనాలు గమనించ తగివున్నవి. సోవియట్, చైనా అధినేతలతో భారత కమ్యూనిస్టు నాయకులు ఆసియా వ్యవహారాలమీద, ముఖ్యంగా యిండియానుగురించి సమాలోచనలు జరిపారట.

విప్లవ పరిస్థితి చాలవరకు మారిందనీ, కాబట్టి ఆ దృష్ట్యా యిండియాలో కమ్యూనిస్టుల విధానంకూడ మారాలని చైనా అధినేతలు మన కమ్యూనిస్టు నాయకులకు వివరపరచారట. ఇండియా – చైనాలమధ్య సుహృద్భావందశ దాటిపోయిందనీ, దానిని మళ్ళీ పునరుద్ధరించ ప్రయత్నించడం వ్యర్థమనికూడ తెలపోసుకున్నారట. కాబట్టి ఇండియా ప్రభుత్వ విధానాలను, విప్లవవ్యతిరేకమైనవనీ, అభివృద్ధి నిరోధకంగావున్నవని బహిర్గతంచేసి, ప్రజలను కాంగ్రెసునుండి తమవైపు త్రిప్పుకోవాలని చైనా సోవియట్ అధినేతలు ఆదేశించారని తెలుస్తున్నది. పార్లమెంటరీ పద్ధతులలో అధికారం హస్తగతం చేసుకోగలమని భారత కమ్యూనిస్టులు భావించడం పొరపాటనీ; కాని ఆ విధానం పనికిరాదని చెప్పకుండా, లోలోపల "ప్రజా ఉద్యమ స్థావరాల"ను (సాయుధ పోరాటానికి కీలక ప్రాంతాలు) ముమ్మరంగా నిర్మించుటకు పూనుకోవాలని చెప్పారట.

ఈ సందర్భంలో మావో రూపొందించిన క్రొత్త థీసిస్ (సిద్ధాంతం) ముఖ్యంగా పరిశీలించదగివుంది. యిది చాలరహస్యమైన పత్రంగా వుంచబడుతున్నది. ఇందులో యిండియాను గురించి ప్రత్యేకంగా పేర్కొనబడివున్నదట. ఈ థీసెస్ లో, ఆసియా ఆఫ్రికాఖండాల దేశాలలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దాదాపు అంతరించిపోయిందనీ, చాలకాలం యిండియాలో గూడ అది మనదనీ; ఆసియా–ఆఫ్రికా రాజ్యాల నాయకులు చాలమంది అమెరికా పెట్టుబడిదారులకు అమ్ముడుపోయారనీ; ప్రతిచోట సైనిక నియంతృత్వాలు తలెత్తుతున్నవనీ; "తటస్థ విధానం" పనిచేయదనీ; కాబట్టి అంతిమపోరాటానికే కమ్యూనిస్టులు సంసిద్ధులు కావలసివుంటుందనేది మావో క్రొత్త సిద్ధాంతం.

క్రొత్త భావాలతో, క్రొత్త ప్లానులతో, ఆదేశాలతో మన కమ్యూనిస్టు నాయకులు పెకింగ్ నుండి తిరిగివచ్చారు. వీటి ప్రభావం యిండియా కమ్యూనిస్టుపార్టీ మీరట్ సమావేశంలోగాని బయటపడదు. ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టుపార్టీని ఆశ్రమసంఘంగా పరిగణించకుండడం ప్రమాదకరం.

## చైనా ఆయుధాలు

పంజాబులోని స్పితిలోయలోకి చైనావారు దొంగతనంగా ఆయుధాలను చేరవేస్తున్నారు. స్పితిలోయలోని 30 చదరపుమైళ్ళ ప్రాంతం తమదని చైనా వాదిస్తున్నది. ఇది టిబెట్ పరిసరాల్లో వుంది. ఆ ప్రాంతంపై ఏ క్షణంలోనైనా దురాక్రమణ జరిపే ప్రమాదం కలదు. కాబట్టి స్పితి – టిబెట్ సరిహద్దులలో రక్షణ ఏర్పాట్లను ప్రభుత్వం తీవ్రతరం చేయడం సంతోషమేకాని చైనా పంచమాంగదళంగా పనిచేస్తున్న కమ్యూనిస్టుపార్టీపట్ల నిఘా వేయకపోవడం విచారకరమైన విషయం. లాహోల్, స్పితిలలో యీ గూఢచారుల అలికిడి విస్తారంగా వున్నదట.

భారత సరిహద్దుల రక్షణ ప్రతిపౌరుని కర్తవ్యము. దీనిపైన భేదాభిప్రాయాలకు తావులేదు. ఈ విషయమై మన కమ్యూనిస్టులు డోలాయమానంగా వ్యవహరిస్తూ, దురాక్రమణ జరిపిన, జరుపుతున్న (చైనా) దేశముమీద భక్తిని నెరపుతూ, చైనా అధినేతల సలహాలను తీసుకొని, తమ పార్టీ విధానమును రూపొందించుకో బోతున్నారు. ఇది సహించరాని విషయం. ఈ దేశద్రోహంపై తీవ్ర చర్య తీసుకోవడం తక్షణావసరం.

---

# మాండూకోట

( 5వ పేజీ కొరవ )

ములలో) దక్షిణాన తుంగభద్రవరకు చేరువనున్న మలయగిరివరకు తూర్పు పడమరలలో సముద్రంవరకు రాజ్యాన్ని పాలించినట్లు గ్రంథస్థమైయున్నది. ఆ కాలంలో మాండూకు భోజకటకమని పేరుండేది. ముఖ్య నగరమైన భోజకటకముయొక్క విస్తీర్ణము 247 చదరపుమైళ్లు. అప్పుడు త్రవ్వించిన కటాకాలలో ఇంకా 26 మాండూకోటలో కలసే చెదరకుండవున్నవి. ఇప్పటి భోపాలు పేరు అప్పుడు భోజపాలుగా వాసిగాంచియుండెను. 2300 అడుగుల ఎత్తులో చల్లదనాన్ని ప్రసాదిస్తుండిన మాండూ విలాసార్థం రాజులకు వుపయోగపడుతూ, అవంతి అనే మారుపేరుగల ఉజ్జయిని రాజకీయంగా ప్రధాన నగరంగా వుండేది.

మాండూ అనే పదం మండపమువలె ఎత్తుగావుండిన యీ ప్రదేశానికి కాలగతివల్ల వచ్చిన వికృతరూపము. మాండూకు చుట్టు భయంకరమైన లోతైన లోయలున్నవి. 700అడుగులలోతు, ఆరు ఫర్లాంగుల వెడల్పు అయిన అగడ్తలు చుట్టు వున్నాయి. ఉత్తరాది చక్రవర్తులకందరికి దక్షిణాపథమునకు పోవు మార్గములో మాండూ వుండినందున, ఈ నగరానికి ముఖ్యంగా మొగలు చక్రవర్తులకాలంలో ఎంతో గౌరవము ఆదరమువుండేది. ఈ కోటకుచుట్టు బండరాతితో నిర్మితమైన కోటగోడ వలయము 40 మైళ్లు. 1360 వరకు బంగారు గోపురాలతో విరాజిల్లుతుండిన 700 దేవాలయాలు పూజపునస్కారాలతో ఈ కోటలో శోభిల్లుతూ వుండేవట. 1732 లో ఈ కోట మహారాష్ట్రుల స్వాధీనమైనది. 1948 వరకు ఈ మహారాష్ట్ర పీష్వాల వంశస్థుడైన ధారరాజా శిథిలమైన యీ కోటపైన పెత్తనం చేస్తూవుండి వల్లభభాయి పటేలుకు అప్పగించి పదచ్యుతుడైనాడు. కాళిదాసు మేఘసందేశాన్ని యీ కోటలోనే రచించాడని ఇక్కడి ప్రతీతి. హోల్ కారాసంస్థాన ప్రజ్ఞావంతురాలైన రాణీ అహల్యాబాయి ఏలిన ఇండోరుకు సమీపంలోవుండే మహేశ్వర్ లోనే, మాండూకోట విశాల ఆవరణంలోవుండే నీలకంఠ అనే మొగలుల శిల్పకళ ప్రసారపు ప్రాసాదాన్ని దేవాలయంగామార్చి అద్భుత శివలింగాన్ని ప్రతిష్ఠించింది కాశీరావు పీష్వాకాలంలోనే. అక్బరుచక్రవర్తి దీన్ని నీలకంఠ్ అని (నీలవర్ణపునీరు) ఈ జలపాతాన్ని పిలిచేవాడు.

మాండూలో ఊరుపేరులేకుండా చనిపోయినప్పటికీ సుందరమైన మందిరాన్ని తన గోరీపైన కట్టించుకున్న దాయి (పిల్లలను ఎత్తుకొని ఆడించే నౌకరు) గోరీకి దూరంగానున్న ఒకరాతిపైన నిలుచుకొని బిగ్గరగా పిలిస్తే స్వచ్ఛంగా ఆదే మాట ప్రతిధ్వనించడమే ఇచ్చటి విచిత్రము. గోలకొండలోకూడ ఇట్టి విశేషమే కానవచ్చును.

హైందవ శిల్పాలు, హైందవ దేవాలయ నిర్మాత, సంస్కృత పండితుడు అయిన హోషంగషా ఢిల్లీలోని జామ్మామసీదుకన్న, శ్రీనగరులోని జామ్మామసీదుకన్న ఎన్నోరెట్లు పెద్దది, సుందరమైనది అయిన గొప్ప మసీదును తాజమహలును నిర్మించిన శిల్పుల చేతనే కట్టించి, కట్టినవారిపేర్లను (శివరాం, జాదురాయిలబ్ ఫుల్లా, అహమ్మద్) ముఖద్వారంపైన చెక్కించి తాను బ్రతికియుండగానే తనకు తన ఇద్దరు భార్యలకు ఇద్దరు కుమారులకు ఒక సుందరమైన గోరీనికూడ మసీదు వెనుక భాగంలో నిర్మించుకొని చరితార్థుడైనాడు. అతడు చనిపోవునప్పుడు వ్రాసిన వీలునామాలో అతడు కోరిన కాంక్షలు ఇవి.

1) నా హైందవ ప్రజలను నా తదనంతరం రాజ్యానికి వచ్చేవారు ఏవిధముగాను హింసించక ఆదరించవలెను.

2) పూర్తి చేయకుండానే నేను పోతున్నందున నాగోరీని పూర్తిగా నిర్మించవలెను.

3) నాచిన్నకొమారుని ప్రేమతో చూడండి.

---

# భూకంపం

(మొదటిపేజీ కొరవ)

హడావిడిలో అందరు మేలుకొని వున్నందున వెంటనే భూకంపంగా గమనించామని శ్రీ పెరుమాళ్ల నాయుడుగారు తెల్పుతున్నారు.

కొడులోగూడ మిద్దెలమీద నిద్రపోతున్నవారు యీ శబ్దానికి, కంపానికి భయపడి వీధిలోనికి పరుగెత్తారని ఆ రాత్రి అచ్చటుండిన ఒకరు చెప్తున్నారు.

నెల్లూరుకు దక్షిణంగా యీ కంపం వున్నట్లులేదు.

---

# భావతరంగాలు

(మొదటిపేజీ కొరవ)

పోయినట్లులేదు. సోషలిజానికి సోషలిస్టు పార్టీ నాయకులకంటే, జవహర్లాల్ నెహ్రూ ఎక్కువ సేవచేశారని వారి దృఢనమ్మకం. కావుననే రాజాగారు సోదరులకు కాంగ్రెసుకు సన్నిహితులౌతున్నారు. లేకపోయినా తాను, తనవర్గీయులు కాంగ్రెస్ లో కలిసిపోయామని వారి ప్రకటన తెలుపవచ్చు. ఈ విషయం శ్రీ పి. వి. జి. రాజాగారు 20 తేది హైదరాబాదులో పత్రికావిలేఖరులతో తెలిపిన అభిప్రాయాలవల్ల స్పష్టమౌతున్నది.

*

రాజాగారికి కాంగ్రెస్ లో చేరాలనే అభిప్రాయం యీనాడు కలగలేదు. జయప్రకాశ్ నా, ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారిలను విజయనగరంలో ఒక వేదికమీద చేర్చినప్పుడే వారు యీ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కాని తర్వాత అవిధంగా అనలేదన్నారు. ఆంధ్రపత్రిక విలేఖరిని నిందించారు. అది డెమోక్రటిక్ పార్టీతో సంప్రతింపులు సాగుతున్న సమయం కాని యీనాడు ఆ విలేఖరి వ్రాసిందే యదార్థమని అనుకోవలసివస్తున్నది.

ఆంధ్రలో కాంగ్రెస్ దర్బారును పూర్తిగా తెరిచివుంచారు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు. ఎవరికైనా ఎప్పుడైనా స్వాగతం చెప్పబడుతుంది. పెద్దపేరు, పలుకుబడి, పదమూడుమంది సభ్యులుగల పి.వి.జి. రాజాగారు వస్తానంటే సుస్వాగతం యివ్వబడుతుంది.

స్వర్గీయ కళా వెంకట్రావుగారు అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వున్నప్పుడు, ప్రజాసోషలిస్టు నాయకులు కాంగ్రెస్ను జమీందార్ల సంస్థ అని నిందిస్తే, మీరూ ఒక సంస్థానాధీశులున్నారుగదా అని వెంకట్రావుగారు ఎదురు సవాలుచేశారు. ఆ సంస్థానంలేని సంస్థానాధీశులుకూడా కాంగ్రెస్ లోకి వస్తున్నారు. రాజాగారు కాంగ్రెస్ లో చేరడం నిజమైతే అది ఆ సంస్థకు మంచిబలాన్ని చేకూర్చగలదు. అంతేగాదు, ఆంధ్రకాంగ్రెస్ రాజకీయాలు మంచి రసవత్తర ఘట్టంలో పడవచ్చు.

అయితే రాజాగారు కాంగ్రెస్ను ఏనాడైనా, సోషలిస్టుపార్టీలను విడిచిపెట్టినట్లే, వదలి స్వతంత్రపార్టీ వంటి వాటిలోకి పోయేటట్లుంటే, ఆనాడు కాంగ్రెస్కు వాటి స్థితి పట్టకూడదనిమాత్రం కోరుకోవలసివుంటుంది.

---


## గోకుల బృందావన్

కాఫీ - భోజన - వసతి గృహము

బృందావనము — నెల్లూరు

* * * *

మా ఆతిథ్యం మీకు ఆరోగ్యము - మా ఆదరణ మీకు మర్యాద - మీ యింటికన్న మా హోటలు పదిలం - ఇంతకన్న మీకు మంచి వాతావరణం కలిగిన హోటలు మరియొకటి లేదని మీరే చెప్పగలరు - దయచేసి మా ఆతిథ్యమును స్వీకరించండి.

మీ వాడు

గుండాల బాలకృష్ణారెడ్డి


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.